ఆంధ్ర సేఫ్ కంపెనీ
(H.O.) విజయవాడ 1
ఫోన్ నం 1441
2002
నేడే సంప్రదించండి

Regd. No. M. 1118

సంపుటం 49 సంచిక 237

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO

శుక్రవారం 30-11-1962 ★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

కె. వీ. రావుగారి ఆయుర్వేద మహాభృంగరాజ తైలము
పెంట్రుకలనురాలనీయదు
తలబాధలనునివారించును

తలనిత్తలంపుగ తిరిగిఢిల్లీకి కొండిస్రాక: వెంటనే నెహ్రూతో చర్చ

పాక్ నాయకులతో సమాలోచన ముగించి బ్రిటిష్ మంత్రి రావడంలో ప్రత్యేకత వున్నదని అభిజ్ఞవర్గాల భావం

చైనాతో యుద్ధం సాగినంతకాలం కరాచీ కాశ్మీర్ సమస్యను ఎత్తివీల్లేదని హారిమన్: పాక్ సేనానులతో జనరల్ ఆడమ్స్ చర్చలు జరిపే సూచన

న్యూఢిల్లీ, నవంబరు 29:

భారతదేశంలో మంతనాలు ముగించుకొని పాకిస్తాన్ ప్రభుత్వనాయకులతో చర్చలు సాగించడానికి మొన్న మంగళవారంనాడు న్యూఢిల్లీనుంచి రావల్పిండికి బయలుదేరివెళ్లిన బ్రిటిష్ కామన్‌వెల్తు వ్యవహారాల మంత్రి శ్రీ డంకన్ శాండిస్ నేడు తిరిగి న్యూఢిల్లీకి వచ్చారు.

ఢిల్లీకి వచ్చిన వెంటనే ఆయన శ్రీ నెహ్రూను కలుసుకున్నారు.

శాండిస్ కార్యక్రమం ప్రకారం ఆయన పాకిస్తాన్‌లో మంతనాలు ముగించుకొని లండన్‌కు వెళ్ళిపోవలసివుంది. కాని ఇటీవల హఠాత్తుగా తిరిగి ఢిల్లీకి రావడంలో ఏదో పెద్ద కారణమేవుండి వుంటుందని ఇక్కడ అభిజ్ఞుల భావిస్తున్నారు.

శ్రీ శాండిస్ యాత్ర దృష్ట్యా భారత పాకిస్తాన్‌లమధ్య ఏయోధ్యకు అమెరికా బ్రిటన్‌లు రెండుగట్టుగా ప్రయత్నిస్తూవున్నాయి. కాని ఇంతవరకు పాకిస్తాన్ అందుకు అంత సముత్సాహం ప్రదర్శించడంలేదు. కాశ్మీర్ సమస్య శీఘ్రతీర్పు తమకు ఖరీదుగాదని పాకిస్తాన్ ప్రభుత్వ అధికారులు స్పష్టంచేస్తూవున్నారు. కాబట్టి వండుయాత్రి నుండి ఎత్తుకొచ్చేందుకు బ్రిటన్, అమెరికాలు భారత్‌కు ఆయుధాలు ఇస్తున్నందుకు ఆగ్రహాన్ని కూడా ప్రదర్శిస్తున్నారు.

ఈ పరిస్థితులలో శ్రీ హారిమన్, శ్రీ డంకన్ శాండిస్‌లు ఢిల్లీలో భారత ప్రభుత్వ నాయకులతో మంతనాలు ముగించుకొని పాకిస్తాన్ చేరుకున్నారు. శ్రీ శాండిస్ మంగళవారం రాత్రి ఇక్కడినుంచి బయలుదేరి శ్రీ హారిమన్ బుధవారం బయలుదేరి వెళ్ళారు.

ఈ ఇద్దరు పాకిస్తాన్ నాయకులతో మంతనాలు సాగించారు.

ఆయూబ్‌తో శాండిస్ హారిమన్‌ల చర్చలు

గతరాత్రి శ్రీ హారిమన్, శ్రీ శాండిస్‌లు పాకిస్థాన్ అధ్యక్షుడు శ్రీ అయూబ్‌ఖాన్‌తో భోజనాలముందు మంతనాలు సాగించారు. అంతకుముందు శ్రీ శాండిస్ శ్రీ అయూబ్‌ఖాన్‌తో 4 గంటలకు పైగా మాట్లాడారు. రావల్‌పిండిలోని బ్రిటిష్‌వర్గాలవారు ఈ సమావేశాలు ఇంకా సాగుతాయని, అవి పూర్తి చేసుకొని శ్రీ శాండిస్ శుక్రవారంనాడు బ్రిటనుకు బయలుదేరివస్తారని విలేఖరులకు తెలియజేశారు.

కాని అదిఅట్లా జరగలేదు. ఇప్పుడు శ్రీ శాండిస్ హఠాత్తుగా ఢిల్లీకి బయలుదేరివచ్చారు.

పాక్‌దు పోయేముందు నెహ్రూతో హారిమన్

ఇక్కడి ఇంతో విశేషమేమంటే, ఢిల్లీనుండి పాకిస్తాన్‌కు బయలుదేరి పోయేముందు అమెరికా ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ అవెరిల్ హారిమన్ ప్రధానమంత్రి శ్రీ నెహ్రూతో సుదీర్ఘమైన చర్చలు జరిపారు. అతిత్వరలోనే ఆయన రావల్‌పిండికి బయలుదేరివెళ్లారు. రావల్‌పిండిలో ప్రతికా విలేఖరులతో మాటాడుతూ కాశ్మీర్ సమస్యను భారత పాకిస్తాన్‌లు ఈధియులు పరిష్కరించుకోవాలని, తమవ్యయంకన్న పరిష్కారానికి ఢిల్లీనుండి తాను ఏతీర్మానమూ లేదనీ శ్రీ హారిమన్ వెల్లడించారు. ఢిల్లీలో జరిగిన పత్రికా విలేఖరుల గోష్ఠిలో తాను భారత ప్రధానితో భారత పాకిస్తాన్ సమస్యలను గురించి చర్చించినట్లు చెప్పారు.

ఉభయదేశాలమధ్య సామరస్య ఆశలు

రావల్‌పిండిలో విలేఖరులతో మాటాడుతూ శ్రీ హారిమన్ ఇంకా ఇలా అన్నారు: "తమ ఉభయదేశాల మధ్య సమస్యలను పరిష్కరించి చేసుకోవాలన్న ఎగాక ఇప్పుడు భారత్‌లోను, పాకిస్తాన్‌లోను అభివృద్ధి మైంది. ముఖ్యంగా కాశ్మీర్ సమస్యను పరిష్కరించుకోడానికి పరిస్థితులు ఇప్పుడు చాలా అనుకూలంగా వున్నాయి. ప్రధాని శ్రీ నెహ్రూతో నేను అన్ని విషయాలు చర్చించాను. చైనా దండయాత్రవల్ల ఒక్క భారత్‌కేగాక, పాకిస్తాన్‌కు, అఖిల భారతదేశానికూడా ప్రమాదం వాటిల్లుతున్నది. కేవలం ఎప్పుడో ఇక్కడికి జనరల్ ఆడమ్స్ వస్తారు. ఆయన శ్రీ అయూబ్‌ఖాన్‌తోను, పాకిస్తాన్ సేనానులతోను చర్చిస్తారు."

ఆస్ట్రేలియా విదేశాంగమంత్రి

ఆస్ట్రేలియా విదేశాంగమంత్రి శ్రీ పర్సీ స్పెండర్ కూడా ఇప్పుడు రావల్‌పిండిలో వున్నారు. వారి భార్యకన్న పాకిస్తాన్ విదేశాంగమంత్రి ప్రతినిధివర్గంతోను మాటాడారు. కాండిస్ తిరుగాలు గంట సమయానికిముందు శ్రీ అయూబ్ ఖాన్ 9 నిమిషాలు వేదికమీద మాట్లాడారు. నా బాధ్యతలు నిర్వర్తిస్తూ శ్రీ అయూబ్ ఖాన్ తో మాటాడతారు. శ్రీ హారిమన్ సర్ గార్ఫీల్డ్‌లు ఇవ్వాళ్ళ వేరే కలుసుకుని మాట్లాడుకుంటారు.

ఢిల్లీలో హారిమన్ ప్రకటన

ఢిల్లీ నుంచి విమానం బయలుదేరుతూ విమానాశ్రయంలో పత్రికావిలేఖరులతో ఇట్లా అన్నారు, "నా జాతి భారతదేశం తిగాదాపడుతూవున్న తరుణంలో కాశ్మీర్ విషయంలో తొందరపడిపోవద్దని నేను శ్రీ అయూబ్ ఖాన్‌కు మనవిచేశాను. అయన అక్కడనుంచి చేసినా భారతి రక్షణకృషి బలపీనమవుతుంది."

టర్కీ రాయబారి

పాకిస్తాన్‌లోని టర్కీ రాయబారి శ్రీ పయాద్ ఉలేస్కీ నిన్న పాక్ విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ ఎస్ కె దహ్లాన్‌ను కలుసుకొని భారత్‌కు బ్రిటన్ అమెరికాల సహాయాన్ని గురించి, అందువల్ల పాకిస్తాన్‌కు ఏర్పడుతున్న సమస్యలను గురించి చర్చించారు.

శ్రీ శాండిస్

ఎంతో అవసరమైతేనే కొనండి ధరలను అదుపులో పెట్టండి

ఆంధ్రప్రదేశ్ రక్షణనిధి

ఇంతవరకు 35 లక్షలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవం 29: జాతీయ రక్షణ నిధికి ఆంధ్రప్రదేశ్‌లో వేకరింపబడిన విరాళాలు మొత్తం రు 35 లక్షల నవం 15,000 రూపాయల బంగారం అని అధికార ప్రతినిధి ఒకరు వెల్లడిచేశారు.

బహమాస్ సమావేశం: డెనడాకు గూడా ఆహ్వానం

లండన్, నవంబరు 28: డిసెంబరు 21 వ తేదీన నసూలాలో జరుపబడనున్న బహమాస్‌లోని లైఫర్ కీలో తమను కలుసుకోవలసిందిగా శ్రీ హెరాల్డ్ మాక్మిలన్ కెనడాప్రధాని శ్రీ జాన్ గ్రేన్ బేకర్‌ను ఆహ్వానించారని నేడిచ్చిన అధికార పూర్వకంగా వెల్లడియైంది.

కమ్యూనిస్టుచైనా దురాక్రమణను ఎదుర్కొనడంలో భారతప్రభుత్వం అవసరాలను అంచనా వేయడానికి వచ్చిన అమెరికా, బ్రిటన్ సైనికనిపుణులు వరసగా జనరల్ సర్ రిచర్డ్‌హాల్ (బ్రిటిష్ ఇంపీరియల్ చీఫ్ ఆఫ్ స్టాఫ్) ఒక బ్రిటిష్ వైమానికాధికారి, జనరల్ పాల్ ఆడమ్స్ [అమెరికా సైనికనిపుణుడు.]

చైనా దురాక్రమణను ఎదిరించడంలో భారత సేనల అఖండపరాక్రమం

హారిమన్ ప్రశంస: పజల కృతనిశ్చయానికి అభినందన

సహాయంవిషయంలో ఎవరి ఒత్తిడులకు అమెరికా అంగీకరించదని స్పష్టీకరణ

న్యూఢిల్లీ, నవంబరు 28: భారత సైనికుల పరాక్రమాన్ని, సైనికుల దాడిని ఎదుర్కొనడానికి భారతప్రజల సంకల్పప్రదర్శించిన ప్రమాణికతను, కృతనిశ్చయాన్ని ప్రశంసిస్తూ అమెరికా ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ ఎవరెల్ హారిమన్ నేడు ఇక్కడి పత్రికావిలేఖరులతో ఢిల్లీలో ఒక ప్రకటన చేశారు.

చైనీయుల దండయాత్ర ఫలితంగా భారతదేశంలో ఏర్పడిన రాజకీయ, ఆర్థిక, సైనిక పరిస్థితిని పరిశీలించి, అధ్యయనం చేసి తమ నివేదిక అందచేయటమే తమ లక్ష్యమని వారు తెలియజేశారు.

ఈ పర్యటనలో తమకు కలిగిన భావాలను వివరిస్తూ శ్రీ హారిమన్ ఇట్లా అన్నారు: భారతీయ సైన్యాలంటే మాకు (అమెరికన్లకు) ఎప్పుడూ గౌరవభావం ఉన్నది. వారు యుద్ధం చేస్తూ వుండగా మాలో చాలామంది ఎదురుగా నుండటం జరిగింది. అంతేకాక పెక్కుమంది అమెరికన్లు వారితో కలిసి పోరాడుతూడాన్నారు. భారతీయ జవానులు సంగర్షి జనరల్ పాల్ ఆడమ్స్ ప్రకటన ఇదివరకే వెలువడింది. గొప్పదైన ప్రపంచయుద్ధంలో భారతీయ సైనికుల దివిజక ఒకటే ఇగ్రిటియూలో పోరాడటం నేను చూచాను. ఇటీవల నేనా ప్రాంతంలో ఆ డివిజన్ సైనికులే లాగా దృఢచిత్తాన్ని, అసాధారణ ధైర్యపరాక్రమాన్ని ప్రదర్శించిన ఒక భారతీయ రెజిమెంట్‌ను జనరల్ పాల్ బిల్లోరియా ప్రశంసించటం నేను స్వయంగా చూచాను. ఆ సంఘటన జరిగి ఈనాటికి సుమారు ఉన్నది. మీకు సైనిక సామగ్రి ఎంతకావలసివుంటే అంత సహకారం వినియోగపరుస్తుందని నమ్మకం తెలుసు."

భారతదేశమంతటా ఇప్పుడు ప్రతి ఒక్కరి తమకు పదళ్ళప్రాయంకలిగించిందని శ్రీ హారిమన్ తెల్పారు. ప్రజ, విద్యుత్, సేవలరూపంలో ప్రజలు స్వచ్ఛందంగా ఇస్తున్న సహాయాలుకూడా ప్రశంసనీయంగా వున్నాయన్నారు. దేశవ్యాప్తంగా ప్రజలు చూపుతున్న దృఢసంకల్పమే ప్రధానమైనదిగా తమకు కనబడుతోందన్నారు.

"మీ తరఫున మేము ఇచ్చిన సహాయం సమర్థవంతమైనదిగా ఉండాలనే అభిప్రాయం మీలో నెలకొని వుంటుందనీ అయితే అమెరికా అట్టి సహాయం అందించగలదనీ శ్రీ హారిమన్ ప్రకటించారు.

భారతదేశానికి చెయ్యగలిగినదానికి ధీంపరతులేవీ మీతో ఒప్పందంలో లేవనీ శ్రీ హారిమన్ తెల్పారు.

"మేము స్వతంత్రులము. ఎవరికి సహాయంచెయ్యాలో మేమే నిర్ణయించుకుంటాం. భారతదేశానికి సైనిక సహాయం చేసినంగూడల, అమెరికాకు కలిగేలాభాలే పాకిస్తాన్‌కు కూడా కలుగుతాయి. దీనిని పాకిస్తాన్ అంగీకరించక పోవటం శోచనీయం" అని ఆయన పేర్కొన్నారు.

ప్రధాని శ్రీ నెహ్రూ అభ్యర్థనపై తమదేశం ఈ సహాయం అందజేస్తున్నామని ఇందుకు సంబంధించిన వివరాలు (సైనిక సామగ్రిని ఖరీదు కివ్వాలా లేక అరువుగా ఇవ్వాలా అన్న సంగతి) ఇంకా నిర్ధారణ కాలేదని శ్రీ హారిమన్ తెలియజేశారు. "మా ఈ ధియు లక్ష్యపూర్తికగ మన సంగా వాటిని రూపొందించటం జరుగుతుంది." అని అన్నారు.

భారతదేశం తమకు సైనికపరమైన సూచనలేకాక సైనిక అవసరాలను గూర్చికూడా చెప్పాలని ఆయన అన్నారు. "నన్నులు విధిరంగా జరుగుతున్నాయి. ఈ సమస్యపై భారత ప్రభుత్వం ఎలాగో ఏమిటో వారు మాకు బాగా తెలిసింది. "యుద్ధాల ఉత్పత్తిని అధికం చేయగలిగినదానికి భారత ప్రభుత్వం అమెరికా సహాయం అర్థించే అవకాశం లేకపోలేదు." అని శ్రీ హారిమన్ తెలియజేశారు.

సైనికులకు కావలసిన ఆహారం, దుస్తులు, ఇతర సామగ్రి సరఫరాలు ప్రధానంగా సైనికులకు అమెరికా సైనికులకు సహాయం అర్థించే అవకాశం లేదా అని విలేఖరి ప్రశ్నించారు.

శ్రీ హారిమన్ ఈ ప్రశ్నకు సమాధానం చెబుతూ ఎరిక్ జాన్‌స్టన్ మాచేరాటానికి తాను ఇక్కడికి వచ్చాడనీ, ఆయన భారతదేశానికి చేరే సైనిక సహాయం విషయం చర్చలలో అమెరికా విధాన మేమిటో ఇంకా నిర్ణయించలేదని చెప్పారు.

"అమెరికా ప్రభుత్వం ఇంకా నిర్ణయించకపోవటమే ఇక్కడ ఇబ్బందికి కారణం. ఆయన ఈ విషయాలన్నీ తిరిగి వెళ్ళాక అధ్యక్షుడు జాన్ ఎఫ్ కెనెడీకి వివరించాలి. అయితే అమెరికా అట్టి సహాయం అందించగలదని శ్రీ హారిమన్ ప్రకటించారు.

రాజధానిలో సినిమా హాళ్ళ తనిఖీ

హైదరాబాదు, నవంబరు 28: జంట నగరాలలోని సినిమాహాళ్ళ వాణిజ్య తనిఖీ డిసెంబరు 3 వ తేదీ ప్రారంభమై నెల రెండవవారములో పూర్తి అవుతుంది. తనిఖీ కార్యక్రమం అధికారులు అగ్నిమాపకశాఖ విద్యుత్‌శాఖ కలిసి చేస్తాయి.

చైనా లక్ష్యాలపట్ల ఆసియా ఆఫ్రికాల 'కనువిప్పు'

భారత్‌పై దండయాత్ర సరిహద్దు తగాదా మాత్రమైందికాదని గ్రహింపు: రస్క్ వెల్లడి

వాషింగ్టన్, నవంబర్ 29:

సరిహద్దులనుగూర్చిన తగాదాను తీర్చుకోవడమేఅయితే, చైనా అంత ఎత్తున దండయాత్ర ప్రారంభంచెయ్యవలసిన అవసరంలేదు. మంతనాలద్వారానే తేల్చుకోవచ్చు. అందువల్ల ఇప్పుడు భారత్‌పై పెద్దఎత్తున దండయాత్రను ప్రారంభంచేయడంవల్ల చైనాలక్ష్యం సరిహద్దుల తగాదా పరిష్కారంకాదనీ, అంతకన్నా విపరీతమైన లక్ష్యాన్ని పెట్టుకొని చైనా ఈ దండయాత్రకు దిగిందని స్పష్టపడుతున్నదని అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ డీన్ రస్క్ నిన్న జరిగిన ఒక టెలివిజన్‌గోష్ఠిలో వివరం చేశారు.

భారతదేశం సరిహద్దులలో చైనా పాల్గొంచిన ఈ పెద్దఎత్తు దండయాత్రి ఆఫ్రోఏషియా రాజ్యాలకన్నా తెలిసిందని, పెకింగ్ ప్రమాదంయొక్క లక్షణం ఎటువంటిదో ఆ రాజ్యాలకు ఇప్పుడు విశదంగా అవగతం అవుతున్నదనిగూడా శ్రీ రస్క్ తెలియజేశారు.

"మాస్కో, వాషింగ్టన్‌ల మధ్య పొసగుతున్న ప్రచ్ఛన్నయుద్ధంలో భాగంగా చైనాదండయాత్రను గూర్చి ఈ రాజ్యాలలో ఏవీ భావించడంలేదు. ఈ దండయాత్రి తమ ఉనికికి, తమ స్వాతంత్ర్యానికి ప్రమాదభూయిష్టమైనదని ఆ రాజ్యాలు గ్రహించాయి" అని ఆయన అన్నారు.

మాస్కో, పెకింగ్ తగాదాలను గూర్చిన ప్రశ్నలకు సమాధానమిస్తూ, "ఆ తగాదా కొంత తీవ్రంగానే పొసగుతున్నది దాని ఫలితాలుగూడా తీవ్రంగా వుండేట్లే కన్పిస్తున్నాయి. అయితే ఈ తగాదావల్ల మనకు కలిగేలాభం ఎటువంటిదో ఇంకా తేలడంలేదు." అని ఆయన సమాధానంచెప్పారు. ఈ తగాదావల్ల ఏదోమేలు తమకు జరుగుతుందని పాశ్చాత్యరాజ్యాలు భావించడం తగదని హెచ్చరించారు.

"కమ్యూనిస్టుల తగాదా అంతా సిద్ధాంతానికి, అసిద్ధాంతాన్ని పాటించడానికి సంబంధించిన ఎత్తుగడలకు సంబంధించిందిమాత్రమే పొసగుతోంది. అంతేగాని అసలు లక్ష్యంలో భేదం కన్పించడంలేదు. ప్రపంచం అంతటా తమపద్ధతి కమ్యూనిజాన్ని వ్యాపింపచేయాలన్నదే అరెండు దేశాల లక్ష్యమన్నా" అన్నారు.

ఈ తగాదాలవల్ల ఇంతో గమనార్హాన్ని వెల్లడిచేస్తూ, ఇది కమ్యూనిస్టు ప్రపంచం నాయకత్వంకోసం జరుగుతున్నదని గూడా శ్రీ రస్క్ వివరించేశారు. "ఈ రెండు రాజ్యాలమధ్య తగాదావల్ల ప్రపంచ కమ్యూనిస్టుపార్టీలు అయోమయంలో పడిపోతున్నాయి. అంతవరకు స్వతంత్ర ప్రపంచానికి ఇందువల్ల కొంత మేలు కలుగుతోంది. అయితే ఇది మనకు పిరసుఖాన్ని ఇచ్చే మేలుమాత్రంకాదు" అన్నారు.

కల్తీ వర్తకునికి రు. 100 జరిమానా

హైదరాబాద్, నవం 29: కల్తీ చేసిన పేరుశనగనూనె అమ్మినందుకు, పురానాపూల్ ప్రాంతానికి చెందిన ప్యారీ అలీ అనే నూనె వ్యాపారికి మూడవ నగర మేజిస్ట్రేటు శ్రీ యు. ఎ. యాదగిరి రావు రు 100 ల జరిమానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో 6 వారాల కఠినశిక్ష అనుభవించాలని మేజిస్ట్రేటు తీర్పులో పేర్కొన్నారు.

మున్సిపల్ కార్పొరేషన్ ఇన్స్పెక్టరు శ్రీ గోవిందరావు హాల్దేకర్, ఆహార పదార్థాల కల్తీచట్టం క్రింద ముద్దాయిపై కేసు పెట్టారు.

ఆంధ్రప్రదేశ్ సినిమా నిబంధనలు

ఆంధ్రప్రదేశ్ సినిమా (కట్టుబాటు) నిబంధనలు రాష్ట్రమంతటా జూలై 20 నుండి అమల్లోకి వచ్చాయి. నిబంధనలు అచ్చుఅయి 0, 50 పైసల చొప్పున సెక్రటరీ ఆఫ్ ప్రింటింగ్ శాఖ చిత్రయానికి సిద్ధంగా వున్నాయి.

తెలంగాణా రాజకీయ బాధితుల సంఘం

హైదరాబాద్, నవంబరు 27: తెలంగాణా రాజకీయ బాధితుల సంఘం పబ్లిక్ సర్వీస్ కమిషన్ రిజర్వేషన్ పట్టుపట్టి క్రింద సమర్పణ అయింది. దీనికి శ్రీ రామకృష్ణారావు పాల్వాయి కార్యదర్శులు శ్రీ విశ్వనాథ్ ఆనుమాన్ జాయింట్ సెక్రటరీలుగా వున్నారు.

ప్రధానోపాధ్యాయులకు అలౌంటు పెన్షు

హైదరాబాద్, నవంబరు 27: కరీంనగర్ జిల్లాలోని, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అలౌంటు పెన్షు 1963 నవంబరులో జరుగుతుంది. దరఖాస్తులను ప్రభుత్వ పరీక్షల కమిషనరుకు పంపుటకు డిసెంబరు 15 ఆఖరుతేదీగా నిర్ణయించారు. సం 1 అనగాద తరువాతతో 22 వ తేదీవరకు పంపవలసివుంది.

అమార్‌పేట సుధాష్ గ్రంథాలయం

హైదరాబాద్, నవంబరు 27: శ్రీ కె. పట్టయ్య అమార్‌పేట లోని సుధాష్ గ్రంథాలయమునకు అధ్యక్షులుగా ఎన్నికైనారు.

ఈ గ్రంథాలయ పరిశీలన కార్యవిధానములుగా ఎన్నికైనారు శ్రీ జి. మల్లేశ్వర్‌రావు ఉపాధ్యక్షులు, శ్రీ బి. సోమయ్య ప్రధాన కార్యదర్శి, శ్రీ టి. యాదగిరి సంయుక్త కార్యదర్శి, శ్రీ కె. పాండురంగం కోశాధికారి, శ్రీ జి. యాదగిరి పబ్లిసిటీ, శ్రీ పద్మనాభయ్య గ్రంథాలయ సిబ్బంది, శ్రీ యస్. పద్మావతి సభ్యులు, శ్రీ యస్. పద్మనాభం

నెల్లూరు మునిసిపాలిటీ

టెండరు నోటీసు

దిగువ తెలిపిన అయిటములకు దిగువ సంతకపుదారునిచేత సీలుటెండర్లు తేదీ 12-12-62 సా॥ 4 గంటలవరకు కోరబడుచున్నవి. టెండర్లు అదేరోజు సా॥ 4-30 గంటలకు తెరువబడును. టెండరు షెడ్యూల్సు ఖరీదుక్రింద మునిసిపలు ట్రెజరీలో రు. 2-06 న. పై. తేదీ 10-12-62 లోగా చెల్లించి పొందవచ్చును. ఇతర వివరములకు మునిసిపలు ఇంజనీరు ఆఫీసునుండి పొందవచ్చును.

వరుస నెం.	పని పేరు	ఎగ్జిక్యూటివ్ సొమ్ము	కావలసిన డిపాజిట్టు సొమ్ము
		రు.	రు.
1.	మునిసిపలు ప్రాథమిక పాఠశాలలకు ఫర్నీచర్ సరఫరా	13,000/-	650/-
2.	మునిసిపలు ప్రాథమిక పాఠశాలలకు కావలసిన సామానుల సరఫరా	3,500/-	165/-

మునిసిపల్ ఆఫీసు, నెల్లూరు. } జి. నరసింహస్వామి, కమీషనర్.

దక్షిణ రైల్వే

గూడూరునుండి రేణిగుంటవరకు నడుచుచున్న నెం. 440 బిట్రగుంట-రేణిగుంట పాసింజరు రైలుబండి 1962 డిసెంబరు 1 వ తేదీ శనివారం మొదలు ఆపివేయబడును. అందుకు బదులు నెం. 442 రేణిగుంట-మద్రాసు పాసింజరు రైలుబండి గూడూరునుండి దిగువ తెలిపిన వేళలలో నడచును:

నెం. 440		గం. ని.	నెం. 442		గం. ని.
బిట్రగుంట	పోక	6-25	గూడూరు	పోక	13-50
నెల్లూరు	రాక	7-32	రేణిగుంట	రాక	16-30
	పోక	7-37		పోక	16-55
గూడూరు	రాక	9-10			

గూడూరునుండి నెం. 442 రేణిగుంట-మద్రాసు పాసింజరు రైలు బండి రాకపోకలు పాడిగించినందున 1962 డిసెంబరు 1 వ తేదీ మొదలు రేణిగుంట-గూడూరు సెక్షన్ బ్రాంచి రేజిమీద దిగువ తెలిపిన మార్పులు ఏర్పడును. మరియు మీటర్ రేజిమీదగల రేణిగుంట-తిరుపతి తూర్పు రైలుబండ్లలోను యీ మార్పు లేర్పడును.

గూడూరు-రేణిగుంట అప్ రైళ్లు			రేణిగుంట-గూడూరు డౌన్ రైళ్లు		
444 పాసింజరు		గం. ని.	79 పాసింజరు		445 మిక్సెడ్ గం. ని.
గూడూరు	పోక	10-10	రేణిగుంట	పోక	11-10 / 6-30
రేణిగుంట	రాక	12-50	గూడూరు	రాక	13-45 / 10-55
				పోక	15-05 / ...

రేణిగుంట-తిరుపతి తూర్పు అప్ రైళ్లు నెం. 1163 పాసింజరు రేణిగుంట పోక గం. 13-00 ని. || తిరుపతి తూర్పు రాక గం. 13-30 ని.

2. అదే తేదీనుండి నెం. 754 తిరునల్వేలి-టూటికొరిన్ పాసింజరు రైళ్లు దిగువ తెలిపిన మార్పు చేయబడిన వేళల ప్రకారము నడచును:

తిరునల్వేలి	పోక	6-00	పాండియపురం	పోక	7-35
తిరైయూరు	పోక	6-10	కైలాసపురం	పోక	7-49
గంగైకొండన్	పోక	6-23	తట్టప్పారై	పోక	8-01
సర్కైవార్	పోక	6-36	మిలలిటక్	పోక	8-17
మనియాచ్చి	రాక	6-50	టుటిమెలూర్	పోక	8-32
	పోక	7-25	టూటికొరిన్	రాక	8-50

3. మార్గమధ్యములోని స్టేషనుల పూర్తి వేళలు కావలసినవారు ఆయా స్టేషన్ మాస్టర్లను సంప్రదించి తెలుసుకొనవచ్చును.

చీఫ్ ఆపరేటింగు సూపరింటెండెంటు

హెవీ ఎలెక్ట్రికల్స్ (ఇండియా) లిమిటెడ్

(భారతప్రభుత్వ యూజమాన్య సంస్థ) ఎంప్లాయిమెంటు నోటీసు నెం. CO/8

హెవ్వీ ఎలక్ట్రికల్స్ (ఇండియా) లిమిటెడ్, తిరుచిరాపల్లిపద్ద హై ప్రెషర్ బాయిలర్ ప్లాంట్‌లో దిగువ తెలిపిన ఉద్యోగాలకు భారత పౌరులవద్దనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. దిగువ తెల్పిన అర్హతలు గలవారు మాత్రమే దరఖాస్తు చేయవలెను.

కేటగిరీ	ఉద్యోగం పేరు	ఖాళీలు	జీతం స్కేలు
ఎ.	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (సివిల్)	6	రు. 685-40-805-55-860-40-1100-50-1250.
బి.	అసిస్టెంటు సివిల్ ఇంజనీర్	12	రు. 420-30-570-45-615-30-675-ఇబి-30-825-45-870-40-950.
సి.	ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఎలెక్ట్రికల్)	2	రు. 685-40-805-55-860-40-1100-50-1250.
డి.	అసిస్టెంట్ ఎలెక్ట్రికల్ ఇంజనీరు	6	రు. 420-30-570-45-615-30-675-ఇబి-30-825-45-870-40-950.

2. వయోపరిమితులు: A&C ఉద్యోగములకు-45 యేండ్లకు మించరాదు. B & D ఉద్యోగములకు - 30 యేండ్లకు మించరాదు.

3. విద్యార్హతలు: ఎ. & బి. ఉద్యోగములకు: గుర్తింపుబడిన యూనివర్శిటీ నుండి సివిల్ ఇంజనీరింగునందు చక్కని డిగ్రీ పొంది ఉండవలెను (గమనింపదగిన ప్రత్యేక ప్రత్యక్షానుభవం గలవారికి కొంత సడలింపు చూపబడును).

సి. & డి. ఉద్యోగములకు గుర్తింపబడిన యూనివర్శిటీ నుండి ఎలక్ట్రికల్ ఇంజనీరింగునందు చక్కని డిగ్రీ పొందియుండవలెను. (గమనింపదగిన ప్రత్యేక ప్రత్యక్షానుభవం గలవారికి కొంత సడలింపబడును.)

4. అనుభవము: ఎ&బి ఉద్యోగములకు-కనీసము 5 నుండి 7 ఏండ్ల వరకున్ను, 3 నుండి 4 ఏండ్ల వరకున్ను యీ క్రింది పనులందు అనుభవం వుండవలెను.

(ఎ) సివిల్ అండ్ స్ట్రక్చరల్ ఇంజనీరింగు డిజైన్ వారి డిజైన్ ఆఫీసునందు అనుభవము.

(బి) నీటి సరఫరా, మురుగు నీరువేజి, డ్రయినేజి పద్ధతుల నిర్మాణము పనులు, నడుపుపనులందు అనుభవము.

(సి) పెద్ద ఆర్. సి. సి. మేసనరీ లేక ఉక్కు స్ట్రక్చర్లు భారీగా నిర్మించే పనులు చేయుటలో మంచి అనుభవము.

సి&డి ఉద్యోగములు: పంపక పద్ధతి, హౌస్ వైరింగ్, వీధి దీపాలు వగైరా పనులందున్ను, ఎలెక్ట్రిక్ సబ్ స్టేషనులు పంపింగు స్టేషనులు యందు 5 నుండి 7 ఏండ్లు, 3 నుండి 4 యేండ్లు వరస క్రమమున అనుభవము పొందియుండవలెను.

5. "ప్రథమమునందే" అర్హులనితోచిన అభ్యర్థులను ఇంటర్వ్యూకు పిలువబడును.

6. ఎన్నుకొనిన అభ్యర్థులను ప్రొబేషన్ క్రింద ఒక సంవత్సరము పనిచేయవలెను. ఈ కాలమందు అతనిపని లేక నడవడిక తృప్తికరముగ లేనిచో ఏ కారణము తెలుపక మరియు ఏ నోటీసు ఇవ్వక ఉద్యోగంనుండి తీసివేయబడును.

7. ఇతర నిబంధనలన్నియు ఒకటిగానున్నను, వారి కోటా మేరకు షెడ్యూల్డు తెగలకులము/కులముల అభ్యర్థులకు ప్రాధాన్యత చూపబడును.

8. దరఖాస్తులు సాదా కాగితముమీద పంపవచ్చును. అందులో అభ్యర్థి దరఖాస్తుచేయు ఉద్యోగము పేరు స్పష్టముగా తెలుపుమా, తన పేరు, అడ్రసు వివరముగా తెలిపి ఈ క్రింది వివరములుకూడా తెలుపవలెను. (1) పరీక్షలు పాసయిన వివరము, సంవత్సరము/డివిజన్/క్లాసు లేక డిస్టింక్షన్ ఏదైనా యున్నచో ప్రతి విషయంలో, తెలుపవలెను (2) అదనపు విద్యావ్యాసంగములు (3) అప్రెంటిస్‌షిప్ (4) అనుభవము, చేసిన ఉద్యోగం, జేసిన్ జీతం (భత్యములు వేరుగా తెలుపవలెను) దరఖాస్తు చేయువారసున్ను, యింటర్వ్యూకు వచ్చిన ఆ వివరములను వాని ఫలితములతోను వివరిస్తూ పూర్తి చేసిన దరఖాస్తులను రిజిష్టరు పోస్టుద్వారా ది సెక్రటరీ అపాయింట్‌మెంట్ బోర్డు, హెవీ ఎలెక్ట్రికల్స్ (ఇండియా) లిమిటెడ్, 113, జోర్‌బాగ్, న్యూఢిల్లీ-3 వారికి పంపుతూ, దరఖాస్తు రుసుంక్రింద రు. 5/- (షెడ్యూలు తులములు/తెగలవారికి రు. 1-25 న. పై) లను హెవీ ఎలెక్ట్రికల్స్ (ఇండియా) లిమిటెడ్, న్యూఢిల్లీ వారికి క్రాస్ చేసిన పోస్టల్ ఆర్డర్ దరఖాస్తుతో జతపరిచి 20-12-62 వ తేదీకి ముందుగ చేరునట్లు పంపవలయును. కవరులపై "హై ప్రెషర్ బాయిలర్ ప్లాంట్, హెవీ ఎలెక్ట్రికల్స్ (ఇండియా) లిమిటెడ్ తిరుచిరాపల్లి యందలి..... ఉద్యోగమునకు దరఖాస్తు" అని వ్రాయవలెను. ఇదివరకే గవర్నమెంటు ఉద్యోగమునందు వున్నవారు లేక మరే ప్రభుత్వ రంగములలో గాని పనిచేయుచున్నవారు, తమ అధికారుల ద్వారా దరఖాస్తు చేస్తూ పైలెట్టు అయినయెడల ఉద్యోగము చేయ విడుదల చేయబడుగురని తెలుపవలెను.

9. ఇంటర్వ్యూకు పిలిచినవారికి II తరగతి రైలుఛార్జీ మాత్రం ఇవ్వబడును.

క్రీడారంగం

హైదరాబాదు పైకి మద్రాసు జట్టు

డిసెంబరు 8 న ఆటలు మొదలు

మద్రాసు, నవంబరు 29: డిసెంబరు 8 వ హైదరాబాదులో జరిగే దక్షిణాసియా రీజనల్ టెర్రిటరీ క్రికెట్ పోటీకి మద్రాసు జట్టు నిర్ణయమైంది. ఈ జట్టు హైదరాబాదుజట్టుతో ఆడుతుంది.

మద్రాసుజట్టులో ఈ క్రిందివారు వున్నారు:

ఎ. జి. కృపాల్ సింగ్ (కెప్టెన్), సి. డి. గోపీనాథ్, ఎ. జి. మిల్కాసింగ్, వి. వి. కుమార్, హబీబ్ అహ్మద్, పి. కె. బిలియప్ప, ఎం. శ్రీనివాస్ (వికెట్ కీపరు), ఎస్. వి. ఎస్. స్వామి, యూ. ప్రభాకరరావు, బి. ఆర్. మోహన్‌రావు, వి. ఎస్. కృష్ణస్వామి, 12 వ మనిషి టి. ఎం. మురారి.

ఆర్. రామచంద్రన్, జి. థామస్‌లు రిజర్వులుగా వుంటారు.

డిసెంబర్ 6 వ ఈ జట్టు హైదరాబాదుకు బయలుదేరుతుంది. జట్టుకు మేనేజరుగా డా॥ గోపాలకృష్ణన్ నియమితులైనారు.

బాస్కెట్ బాల్

త్రివేంద్రం, నవంబరు 26: ఇంటర్ యూనివర్శిటీ (దక్షిణ మండలం) బాస్కెట్ బాల్ టూర్నమెంటులో మద్రాసుజట్టు, కేరళ జట్టును, 69-67 పాయింట్లతో ఓడించి సెమిఫైనల్సులోకి వచ్చింది.

అట్లాగే అన్నామలై విశ్వవిద్యాలయం జట్టును బొంబాయిజట్టు 24 పాయింట్ల తేడాతో ఓడించి సెమిఫైనల్సులో ప్రవేశించింది.

న్యూయార్క్ ప్రత్తిమార్కెట్

న్యూయార్కు, నవంబర్ 28: మార్చి వాయిదాధరలు ఈనెల ఇలా వున్నవి:

ప్రారంభం ధర	34.13
ముగింపు ధర	34.17

మార్కెట్ ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, నవంబర్ 29: శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త, ఉస్మాన్ గంజ్, హైదరాబాదు.

1. నవ్వబియ్యం	63/80
2. దొడ్డుబియ్యం	45/46
3. అక్కుళ్ళుబియ్యం (పాతవి)	55/59
(కొత్తవి)	43.50/48
4. నంబరు 19 బియ్యం	47.50/50
5. గొట్టిబియ్యం	40/42
6. నెం. 24 బియ్యం	67/68
7. ఎస్. కె. కే. బియ్యం	64/65
8. కుమువి బియ్యం	60/61
9. కె. 12 బియ్యం	63/64
10. ఢిల్లీ భోగాలు బియ్యం	61.00
11. తెల్ల జొన్నలు	50/58
12. రాపిడి జొన్నలు	40/45
13. పచ్చ జొన్నలు	33.50/35.50
14. పసుపు	165/175
15. కందులు	50/55
16. ఎర్ర కందులు	48/50
17. పెసలు	45/46.50
18. మినుములు	57.50/63
19. లంకలు	
20. శనగలు	45/46
21. ఉలవలు	34/35
22. బెల్లము	45/57
23. మిర్చి	227/330
24. చింతపండు	80.25/118
25. ఉల్లిగడ్డ	21.62/26.25
26. గోధుమలు	65/75
27. ఎర్ర గోధుమలు	
28. కుక్క గోధుమలు	70.00
29. కుసుమలు	64/67
30. నువ్వులు	95/115
31. ఇలాతి వలుకు చిన్నవి	60/96
32. ఇలాతి వన్ను పెద్దది	90/93
33. ఆముదాలు	54/56
34. వత్తి గింజలు	40.00
35. నూనె	15.62/15.75
36. పెద్ద కందిపప్పు	74/77
37. చిన్న కందిపప్పు	68/71
38. పెసరపప్పు	85/90
39. శనగ పప్పు	62/65
40. నీర శనగ పప్పు	49/57
41. మినపప్పు	72/73
42. లంక పప్పు	52/54
43. ధనియాలు	57/62
44. ఇలాతికాయ	49/55

బంగారు మార్కెట్

హైదరాబాద్, నవంబర్ 29: సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య వెండి బంగారం వర్తకులు, పిడ్డియాంబర్‌బజార్, హైదరాబాదు, ఫోన్ నంబరు 4890.

1. బంగారం	97.00
2. అశోక చీరల	97.25
3. నవరసు	78.00
4. వెండి 100 తులాలు	185.00
5. వెండి చిల్లర తులం	1.95

మద్రాసు

మద్రాసు, నవంబర్ 29

నవరసు (8 గ్రాములు)	రు. 78.00
మైసూరు బంగారం 10 గ్రాములు	రు. 97.00
మూసా బంగారం (10 గ్రాములు)	రు. 94.00
వెండి దిమ్మెలు రెడి (1 కిలో గ్రాం)	రు. 195.00
వెండి చిల్లర ధర 10 గ్రాములు	రు. 2.00

చక్కెర

పారి 100 కి. గ్రాములు బస్తా రు. 110-50 టు 110-75

వేరుశెనగ నూనె

మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా ఎక్స్ పెల్లర్ 3 యస్. యం. ఎ.

రెడి	రు. 165.00
326.80 కిలోగ్రాం తిరువత్తూరు	రు. 156.00
(80 కిలోగ్రాం) వేరుశనగకాయలు (మేలురకంవంటి)	
వేపవిపంట	68/69
16.5 కిలోగ్రాం:	
క్వీన్ యం. యస్.	రు. 53—00
ఆరోన్	రు. 52—00
రజా	రు. 52—00

బొంబాయి మార్కెట్

బొంబాయి, నవంబర్ 29:

వెండి రెడి	రు. 196.00
బంగారం	రు. 99.00
వరన్‌రెడి	రు. 77.50

బంగారం వాయిదా వ్యాపారం నిషేధింపబడినది.

చక్కెర దిగుబడి ఆధారంగా చెఱకు ధరలు నిర్ణయం

లోక్‌సభలో పాటిల్ ప్రకటన: కొత్త ఏర్పాటుకు యు.పి., బీహార్లు తప్ప అన్ని రాష్ట్రాల ఆమోదం

న్యూఢిల్లీ, నవంబరు 27: చెఱకు ధరను చెఱకునుండి వచ్చే చక్కెర ఆధారంగా నిర్ణయించే కొత్తపద్ధతుల విషయంలో చెఱకు ఉత్పత్తిదార్లకు రెండు రాయితీల నిస్తున్నట్టు ఆహార, వ్యవసాయ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నేడు ప్రకటించారు.

ఈ కొత్త ఏర్పాటుపై లోక్‌సభలో రెండుగంటలసేపు జరిగిన చర్చలో జోక్యం కలించుకుంటూ శ్రీ పాటిల్ చెఱకుధరను నిర్ణయించటంలో మొత్తం 7 నెలల వ్యవధికి బదులు డిసెంబరునుండి తూర్పువరకుకల నాలుగు నెలల్లో చెఱకు గలవని శ్రీ పాటిల్ అన్నారు.

చక్కెర ఉత్పత్తిని పెంచవలసిన ఆవశ్యకతను గూర్చి వారు నొక్కి చెప్పారు. చక్కెర ఎగుమతులపై ఏటా సుమారు రు 50 కోట్లు పరిపాదించ వచ్చునని వారు తెల్పారు.

చర్చకు శ్రీ ప్రకాశవీర్ శాస్త్రి లేవదీశారు.

సర్వాంతరం వధి వాయిదాపడింది.

పారిస్, నవంబరు 27: ఫ్రాన్సు అధ్యక్షుడు శ్రీ డి గాల్ నేడు ప్రధానిగా తిరిగి శ్రీ జార్జి పాంపిడోను నియమించారు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1-50: సా॥ 7; ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1-30; సా॥ 6; రా॥ 9.]

శనివారం, డిసెంబరు 1

హైదరాబాద్ (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ 6-35 కార్యక్రమ వివరణ 6-45 భక్తి రంజని (విజయవాడనుండి రిలే) 7-15 సంగీత శిక్షణ (విజయవాడనుండి రిలే) 7-35 బృందగానం 7-45 హరికథ భరద్వాజ్ ఎస్. జి. మోహ బృందం 8-15 హిం. వా. 8-30 విజయవాడ వలె 9 ప్రసార సమాప్తి.

మ॥ 11-40 మాధ్యమిక పాఠశాలలకు విజయవాడనుండి రిలే) 12-10 మాధ్యమిక పాఠశాలలకు 12-30 కార్మికుల కార్యక్రమం ప్రసంగము 1 వనితావాణి (విజయవాడనుండి రిలే) 1-30 విశ్వవిద్యాలయాలకు ప్రసంగం 2 (బి) వలె 2-10 ఉ. వా. 2-20 (బి) వలె 2-30 ప్రసార సమాప్తి. 3-30 బాలానందం పిల్లల కార్యక్రమం 4 ప్రసార సమాప్తి.

సా॥ 6 సాయిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 60 15 నవరస-ఉర్దూ లాంగ్ మాగజైన్ కార్యక్రమం 7-15 తెలుగు మహమ్మద్ 7-20 శ్రోతల ఉత్తరాలకు జవాబులు 7-30 ప్రసంగం (విజయవాడ నుండి రిలే) 7,40 ప్రశ్నల పరంపర 8 ఉర్దూ ప్రసంగం 8-15 ఆంగ్ల ప్రసంగం 8-30 (ఢిల్లీనుండి రిలే) 8-40 విరామ సంగీతము 8-45 క్రీడావార్తలు 8-55 ఈ నాటి ముఖ్యాంశాలు 9-15 ఉ. వా. 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమం 11-05 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)

(89.42 మీటర్లు)

ఉ॥ 6-30 ఎ వలె 7-45 ప్రసార సమాప్తి.

49.02 (మీటర్లు)

8-00 ఎ వలె 9-00 ప్రసార సమాప్తి.

(49.02 మీటర్లు)

మ॥ 11-40 ఎ వలె 12-10 ఎస్. ఎల్. ఎన్. శాస్త్రి: తయోలిని 12-30 ఎ వలె 2-00 వాతావరణ సూచన 2-30 ప్రసార సమాప్తి. 3-30 ఎ వలె 4-00 ప్రసార సమాప్తి.

(60.12 మీటర్లు)

సా॥ 6-00 ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థులకార్యక్రమము 7-30 ఎ వలె 8-30 లయచిత్రం పుచ్చాసుబ్బారావు: మృదంగం 8-15 ఎ వలె 9-15 వాటిక విజయవాడనుండి రిలే 9-30 ఎ వలె 11-05. ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 శుభోదయం 6-35 ప్రసార తరంగిణి 6-45 భక్తిరంజని శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం 7-15 సంగీత శిక్షణ 7-30 నేటి విశేషం 7-35 అయ్యగారి సోమేశ్వరరావు వీణ 8-15 హిం. వా. 8-30 చల్లా కృష్ణమూర్తి శాస్త్రి 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-30 రాష్ట్రగానము 11-40 మాధ్యమిక పాఠశాలలకు 12-10 వాద్య సంగీతము 12-30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాద్ నుండి రిలే) 1-00 వనితావాణి స్త్రీల కార్యక్రమము 1-30 విశ్వవిద్యాలయాలకు (హైదరాబాద్ నుండి రిలే) 2-00 వాతావరణ సూచన 3-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 సాయిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 ఆసుపత్రులు ఆరోగ్య కేంద్రాలు ప్రసంగం 7-40 ఫిల్మ్ సంగీతం 8-00 చల్లా కృష్ణమూర్తి శాస్త్రి 8-30 (న్యూఢిల్లీ రిలే) 8-45 హైదరాబాద్ వలె 8-55 ఈనాటి ముఖ్యాంశాలు 9-15 స్వప్నభంగం వాటిక 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము 11-05 ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)

(416.7 మీటర్లు)

ఉ॥ 6-45 మంగళ గానం 6-50 తుది ప్పాడల్ గల్ 7-0 మతిగ్రంథ పఠనం 7-10 నేటి కార్యక్రమ వివరణ 7-15 త. వా. 7-30 శెయిది కురిప్పుగల్ 7-35 ఎస్. జ్ఞానాంబాల్ 8-0 మధురగీతం 8-15 ప్రసార సమాప్తి.

మ॥ 1-0 కదంబం 1-30 గానమంజరి 1-40 హిందీ వా. 1-50 వాతావరణ సూచన 2-0 త. వా. 2-10 బాలల విద్యాంసులు 2-30 వి. ఆర్. రామలింగం 3-0 ప్రసారసమాప్తి.

సా॥ 5-30 గాత్ర సంగీతం 6-5 ప్రాంతీయ శెయిదిగల్ 6-15 గ్రామస్థులకు తిరుచ్చినుండి రిలే) 7-15 త. వా. 7-30 నిర్మలా రామచంద్రన్ 8-0 వి. మీనా: వీణ 8-30 ఢిల్లీ రిలే 8-40 వాద్య సంగీతం 8-45 వాద్య గోష్ఠి 9-0 వి. రంగనాయకి 9-15 మధురగీతం 9-30 భక్తిపాటలు 9-45 అఖిలభారత సంగీత కార్యక్రమం 11-0 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి)

(211.8, 60.98 మీటర్లు)

ఉ॥ 6-45 ఎ వలె 7-15 సుప్రభాతం సంస్కృతి కార్యక్రమం 7-30 ఎ వలె 8-15 ప్రసార సమాప్తి.

(211.8 94.30 మీటర్లు)

1-00 ఎ వలె 1-40 గీతమంజరి 2-00 మధుర గీతం 2-10 ప్రసార సమాప్తి. 3-00 పిల్లల కార్యక్రమం 3-40 ముత్తువియల్ పిల్లల కార్యక్రమం 4-30 ప్రసార సమాప్తి.

(211.8, 60.98 మీటర్లు)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం 6-05 ఎ వలె 6-15 వాతావరణ సూచన 6-25 కార్యక్రమ వివరణ 6-30 వి. ఆర్: గోపాలకృష్ణన్: వేణువు 7-15 సంగీత కూల 7-30 వాటిక (తిరుచ్చినుండి రిలే) 8-30 వి. ఆర్. కృష్ణన్ 8-55 నేటి కార్యక్రమం 9-00 ఆంగ్ల వా. 9-15 రూపకము (ఆంగ్లం) (ఢిల్లీనుండి రిలే) 9 30 ఆంగ్ల ప్రసంగం 9-45 పాశ్చాత్య సంగీతం 11-05 ప్రసార సమాప్తి.

మీ శిరోజములను ఎలా అలంకరించుకొన్నా స్వస్తిక్ పెర్ఫ్యూమ్డ్ కాస్టర్ ఆయిల్ వాడితే వాటికి క్రొత్త శోభ చేకూరుతుంది ఇప్పుడు సొగసైన క్రొత్త రకపు సీసాలో లభిస్తోంది!
స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్

Records of your Choice

1962 నవంబరులో విడుదలైన క్రొత్త రికార్డులు

N 96225 — సింత సిగురు చిన్నదాన ... ఘంటసాల
నీ చేయి నా చేయి ... ,,

N 96224 — నాగార్జునకొండ వైభవము 1 & 2 భాగములు ... పిఠాపురం నాగేశ్వరరావు

N 96222 — శ్రీ వెంకటేశ్వరస్వామి ఎఱుక 1 & 2 భాగములు ... ప్రయాగ నరసింహ శాస్త్రి

చలనచిత్రం: 'స్వర్ణమంజరి'

N 69745 — అమ్మా ... ఘంటసాల
రావే ప్రణవరూపిణి ... ఘంటసాల

చలనచిత్రం: 'మాయా మోహిని'

N 69742 — అందం చిందే ... జిక్కి
ఎవరు ఎవరు ... పిఠాపురం & స్వర్ణలత

అనుమతి పొందిన డీలర్లు:

లక్ష్మీ కళేశ్వర ట్రేడింగ్ కంపెనీ (రిజిస్టర్డు)	... భీమవరం	కటీఫ్ & కో	... విలూరు
		దుర్గా వెంకటరమణయ్య	... శ్రీకాకుళం
విజయ & కో	... గుంటూరు	డి. శ్రీరాములు	... విజయనగరం
విజయ స్టోర్సు	... గుంటూరు	బైజాగ్ ఎంపోరియం	... విశాఖపట్నం
గిరి & కంపెని	... కాకినాడ	కడియా హోమ్	... విశాఖపట్నం
వి మాడరన్ మ్యూజికల్ & మెడికల్ స్టోర్సు	... పార్వతీపురం	ఆఫ్రికన్ షాప్ & మెడికల్ స్టోర్సు	... విజయవాడ-1
కే. వి రావు & సన్సు	... రాజమండ్రి	ఆఫ్రికన్ షాప్ & మెడికల్ స్టోర్సు	... ప్రకాశం రోడ్, గవర్నరుపేట, విజయవాడ-2.
వెంకటేశ్వర సేల్స్ ఎంపోరియం	... పాలకొల్లు		

టెండరు నోటీసు

యీ దిగువ కనబడిన సామానులు సప్లయిచేయుటకు 20-12-62 తేదీ సాయంకాలం 4 గంటలవరకు సీలు వేసిన టెండర్లు యమ్మిగనూరు పంచాయితీ కార్యనిర్వాహక అధికారిచే తీసికొనబడును. తదితర వివరములు ఆఫీసు పనిగంటలలో తెలిసికొనవలెను.

బంకు-8' పొడవు, 5' వెడల్పు 6' ఎత్తు వుండునట్లు బంకుసీటు లేకులతో తయారుచేయుట. 6 నెంబరు.

2. ఆస్ఫపవర్ స్ప్రేయర్ (వ్యవసాయము కొరకు). 1 నెంబరు.

(సం) పి. విశ్వనాథంచెట్టి,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
ఎమ్మిగనూరు పంచాయితి, ఎమ్మిగనూరు.

చెన్నెకొత్తపల్లి పంచాయితీనమితి

Rc No. 5174/62 B.

టెండరు నోటీసు

(రెండవమారి టెండరు పిలుచుట)

చెన్నెకొత్తపల్లి నుండి వ్యామప్రైల్ రోడ్డువరకు (M% నుంచి 2/2) స్పెషల్ రిపేర్స్ పనిచేయుటకుగాను అనుభవము గల కంట్రాక్టర్లనుండి 7-12-62 సాయంత్రం 3 గం॥వరకు, చెన్నెకొత్తపల్లి పంచాయితీ కార్యాలయమునందు, బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరుగారిచే సీలుటెండర్లు తీసుకొనబడును, మరియు అదేరోజున సాయంత్రము 4 గం॥లకు టెండర్లన్ సమక్షమున టెండర్లను B. D. O. గారిచే తీయబడును.

(1) టెండరువార్లు యీ సమితి యందు రిజిష్టర్డు కంట్రాక్టర్లుగా చేరవలయును. (2) థరావతు సొమ్ము రు. 65 లను సమితి కార్యాలయమునందు చెల్లించిన మిస్ లేనియస్ రసీదును టెండరుతో పాటు జతపరచవలెను. (3) పనిపూర్తి చేయవలసిన కాలము 3 మాసములు. 25-11-62 నుండి రూ. 1-02 న. పైలు చెల్లించి టెండరుషెడ్యూలు సమితి కార్యాలయమందు పొందవచ్చును

బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసర్,
చెన్నెకొత్తపల్లి.

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు

టెండరు నెం. S/289/42 (Misc)/62

పనికిరాని తుక్కు సామగ్రి అమ్మకం.

అరకోణము, ఇంజనీరింగ్ వర్క్ షాపులు, గోల్డన్ రాక్ వర్క్సు లందుగల స్టోర్స్ డిపోలు, పెరంబూరు, హుబ్లి, మైసూరు పాత్ నందలి జనరల్ స్టోర్స్ డిపోలు, గోల్డన్ రాక్ నందలి ఇంజనీరింగ్ స్టోర్స్ డిపోనందున్ను మరియు యితర ప్రాంతములందుగల పనికి రానట్టియు, మరియు తుక్కు సామగ్రి, అవగా మిషనులు, లేతులు, ఎలక్ట్రిక్ జనరేటర్లు, డీజిల్ ఇంజను, డి. సి. మోటార్లు, క్రేనులు, డి. సి. కేబిల్ మరియు సీలింగ్ పంకాలు, పనికిరాని ఇనుపగర్డర్లు, సిమెంటు బ్లాకులు తయారుచేసే యంత్రము, డైవ కాలు, వగైరాలు, ఖరీదు చేసి, తొలగింపబోవుటకు సీలువేసిన టెండర్లను కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్, దక్షిణ రైల్వే, అయనావరం, మద్రాసు-23 వారిచేత 1962 డిసెంబరు 26 వ తేదీ మ॥ 3 గంటలలోగా అందుకొని, 1962 డిసెంబరు 27 వ తేదీ ఉ॥ 11 గంటలకు తెరువబడును.

నిర్ణీత టెండరు ఫారములు కావలసిన వారు కాపీ ఒకటికి రు 5/- వంతున రొఖముగా లేక ఎం. ఓ. గా చెల్లించి, పొందవచ్చును. మరే విధముగా సొమ్ము చెల్లించినా అంగీకరింపబడదు.

టెండరు ఫారములు 21-12-62 తేదీ మ॥ 3 గం॥లకు తరువాత జారీ చేయబడవు.

కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్

బర్మా అధినేత నెవిన్‌తో లక్ష్మీమీనన్ సమాలోచనలు

డిశంబరు 3 కు కొలంబో చేరే అవకాశం

రంగూన్, నవంబరు 28: భారత ప్రభుత్వ విదేశీ వ్యవహారాలశాఖ సహాయమంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ నేడు ఇక్కడ బర్మా ప్రభుత్వాధినేత జనరల్ నెవిన్‌తో 1½ గంటలసేపు సమాలోచనలు జరిపారు.

సమావేశానంతరం ఇరుపక్షాలవారు ఎట్టి వ్యాఖ్యానం చెయ్యలేదు.

ఈ చర్చలలో బర్మాలోని భారతరాయబారి శ్రీ ఆర్. ఎస్. మణి, విదేశీ వ్యవహారాలశాఖ చారిత్రక విభాగం డైరెక్టర్ డా॥ ఎస్. గోపాల్ కూడా పాల్గొన్నారు.

బర్మాపక్షాన జనరల్ నెవిన్‌తో పాటు విదేశాంగమంత్రి ఊ థి నాన్, విదేశాంగశాఖ కార్యదర్శి ఊ పాథిన్ పాల్గొన్నారు.

చర్చల అనంతరం ఏర్పాటైన తేనీటి విందు సందర్భంలో శ్రీమతి మీనన్ బర్మా సమాచార, సాంస్కృతికశాఖ మంత్రి కర్నల్ ఊ హ్లాయింగ్‌తో కూడా సమాలోచనలు జరిపారు.

చైనీయులు ఇటీవల చేసిన ప్రతిపాదనలలోని కొన్ని అంశాలనుగూర్చి వారు ఇచ్చిన వివరణ మరింత అయోమయంగా ఉన్నదనీ, అందువల్లనే భారత ప్రభుత్వం తన వాదాన్ని మిత్రదేశాలకు వివరించడానికి ప్రతినిధివర్గాలను పంపవలసి వచ్చిందనీ శ్రీమతి మీనన్ విమానాశ్రయంలో పత్రికా విలేఖరులకు తెలియజేశారు.

"మా ప్రతిపాదన విస్పష్టంగా ఉన్నది. సమాలోచనలు జరగాలంటే ముందుగా చైనా తన సైనిక దళాలను 1962 సెప్టెంబరు 8 వ తేదీనాటి రేఖకు ఉపసంహరించుకోవాలి" అని కూడా ఆమె విశదం చేశారు.

శ్రీమతి మీనన్ కు విమాన ప్రాంగణంలో తాయ్‌లాండ్, కాంబోడియా, పశ్చిమ ఆఫ్రికన్ రిపబ్లిక్ దేశాల రాయబారులు ఇండోనీషియా రాయబారి కార్యాలయం ప్రథమ కార్యదర్శి, బర్మా విదేశాంగశాఖ అధికారి వ్యాగతం చెప్పారు.

చైనా విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీ హువాంగ్ హువా జకార్తాకు బయలుదేరి వెళ్లినప్పటికంటలో శ్రీమతి మీనన్. డా॥ గోపాల్ ఇక్కడకు వచ్చారు. శ్రీ హువాంగ్ హువా ముగ్గురు సభ్యులతో కూడిన ప్రతినిధి వర్గంతో నిన్న ఇక్కడకు వచ్చి, నేటి ఉదయం జనరల్ నెవిన్‌ను కలుసుకున్నారు.

వచ్చేనెల 3 న సింహళ ప్రధానితో సమాలోచన

కొలంబో, నవంబరు 28: భారత-చైనా సరిహద్దు పోరాటాన్ని గూర్చి భారత ప్రభుత్వం వాదాన్ని సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకకు వివరించడానికి శ్రీమతి లక్ష్మీ మీనన్ వచ్చేనెల 8 వ తేదీన ఇక్కడికి బయలుదేరి వస్తున్నారు.

శ్రీమతి మీనన్ ఇక్కడ ఎన్ని రోజులు ఉంటారో తెలియలేదు కాని, బహుశా ఒకటి రెండు రోజులు ఉండవచ్చు.

ఇలాంటి సందర్భంలోనే చైనా విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీ హువాంగ్ హువా కూడా ఒకటి రెండు రోజులలో ఇక్కడకు రావచ్చు.

ఈలోగా భారత, చైనా దౌత్య ప్రతినిధులు ఇక్కడ ఉన్న వివిధ ఆఫ్రికా, ఆసియా రాజ్యాల దౌత్య ప్రతినిధులను కలుసుకుని తమ ప్రభుత్వాల దృక్పథాలను వివరిస్తున్నారు.

సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకే తిట్టాట్టిన ఆఫ్రికా, ఆసియా రాజ్యాల సమావేశం ఎప్పుడు ఏర్పాటు అవుతుందో కచ్చితంగా తెలియకపోయినా, ఆహ్వానించబడినజేశాలు అంగీకారం తెల్పితే వచ్చే నెల 5 వ తేదీన ఆ సమావేశం జరుగవచ్చునని తెలుస్తోంది.

ఘనా, సమైక్య అరబ్ రిపబ్లిక్‌లలోని సింహళ రాయబారులు, శ్రీమతి బండారనాయకే ప్రతిపాదనకు ఆయా ప్రభుత్వాలు సుముఖంగా వున్నాయని తెల్పినట్లు స్థానికపత్రికలు ప్రకటిస్తున్నాయి.

సుబాంద్రియో, సిహనౌక్ చర్చలు

జకార్తా, నవంబరు 28: కాంబోడియా అధినేత ప్రిన్స్ నరోదమ్ సిహనౌక్, ఇండోనీషియా విదేశాంగమంత్రి డా॥ సుబాంద్రియో నేడు ఇక్కడ భారత-చైనా సరిహద్దు పోరాటం గూర్చి చర్చించారు.

చర్చలఅనంతరం డా. సుబాంద్రియో విలేఖరులతో మాట్లాడుతూ, ఈ విషయ పరిస్థితిని న్యాయమైంతి తొందరలో తొలగించటం అవసరమని తాము ఇరువురూ అంగీకరించినట్లు తెల్పారు.

"ఈ విషయపరిస్థితి ఇంకా కొనసాగినట్లయితే యావత్తు ఆసియాఖండం అభివృద్ధిమీదనే దాని ప్రభావం వుంటుంది అనికూడా ఆయన అన్నారు.

మలయా ప్రధాని వ్యాఖ్య

కొలంబో, నవంబరు 28: యుద్ధవిరమణకు ఉత్తరువు చేయాలనీ, భారత భూభాగంలో తాము ఆక్రమించిన ప్రాంతాలనుంచి చైనీక దళాలను ఉపసంహరించు కుంటున్నట్లు కమ్యూనిస్టు చైనా చేసిన ప్రతిపాదనలు "నిష్కల్మష మైనవిగా కనిపించటం లేదు"ని మలయాప్రధాని టుంకు అబ్దుల్ రహమాన్ నేడు పార్లమెంటులో ప్రకటించారు.

"చైనీయుల ఈ ప్రతిపాదనలను భారతదేశం అంగీకరిస్తుందన్న నమ్మకం నాకు బొత్తిగాలేదు" అనికూడా వారు అన్నారు.

పార్లమెంటు బడ్జెట్ సమావేశం ప్రారంభం అయినవెంటనే భారత-చైనా సరిహద్దు పోరాటం, ప్రథమ చర్చనీయాంశం అయింది.

చైనీయుల దురాక్రమణను ఎదుర్కొనటంలో భారతదేశానికి తోడ్పడే నిమిత్తం ప్రధానమంత్రి ఏర్పాటుచేసిన "ప్రజాస్వామ్య రక్షణనిధి"కి ఇంతవరకూ 2½ లక్షల రూపాయలు విరాళంగా లభించాయి.

చైనీయులదాడికి భారత దేశమే తట్టుకోలేకపోతే "ఆసియాలోనికమ్యూనిస్టేతర రాజ్యాలన్నిటికీ దుర్గతి కలుగుతుంది" అని శ్రీ రహమాన్ హెచ్చరించారు.

చైనా దురాక్రమణ వివరణకు మరికొన్ని ప్రతినిధివర్గాలు

విదేశాలకు పంపడానికి భారత్ ఆలోచన: విదేశాంగశాఖ ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 28: ఇప్పుడు కెయిరో మొదలైన ప్రదేశాలకు పంపినట్లే, మరికొన్ని దేశాలకు కూడా చైనా దురాక్రమణను గురించి వివరించి చెప్పేందుకు, ఆ దేశాల సానుభూతిని సంపాదించేందుకు ప్రత్యేక ప్రతినిధి వర్గాలను భారత ప్రభుత్వం పంపించడానికి నిశ్చయించుకున్నదని, ముందు ముందు ఈ పని జరుగుతుందని భారత విదేశాంగశాఖ ప్రతినిధి నేడు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ వెల్లడిచేశారు.

చైనా దురాక్రమణకు సంబంధించిన వివరాలను గురించి ప్రస్తుతం భారతప్రభుత్వం వివిధ రాజ్యాలలోని తన రాయబారులద్వారా ఆయాప్రభుత్వాలకు విస్తృతంగా అందజేస్తూవున్నదని ఆయన చెప్పారు.

కేటిపాయింట్రింవిదేశాంగమంత్రిత్వశాఖ జారీచేసిన ప్రకటనలో అరబ్‌రిపబ్లిక్, ఘనా, బర్మా, కంబోడియా, ఇండోనీషియా రాజ్యాలు కొలంబోలో సమావేశమైనన్నాళ్ళ సందర్భంలో భారత ప్రభుత్వం శ్రీ వి. కె. కృష్ణ, శ్రీమతి లక్ష్మీమీనన్ నాయకత్వంలో ఆరాజ్యాలకు రెండు ప్రత్యేక ప్రతినిధివర్గాలను పంపినట్లు తెల్పబడింది.

నెహ్రూతో సోవియట్ దౌత్యప్రతినిధిగోష్ఠి

జర్మన్ విదేశాంగమంత్రి చర్చ

న్యూఢిల్లీ, నవంబరు 28: ఢిల్లీలోని సోవియట్ దౌత్యప్రతినిధి, ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూను రాత్రి కలుసుకున్నారు. ప్రధానిని కలుసుకోటానికి ముందు ఆయన, విదేశాంగ కార్యదర్శి శ్రీ యం. జె. దేశాయితోకూడా సంభాషణలు జరిపారు.

సోవియట్ ప్రతినిధి ప్రధాన మంత్రికి ఏదైనా సందేశాన్ని అందజేశారా? అని విదేశాంగశాఖ ప్రతినిధి ప్రశ్నించగా 'తెలియదు'ని జవాబిచ్చారు.

ఆస్ట్రియా రాయబారిగూడా ప్రధాన మంత్రిని నేడు దర్శించారు. ఇక్కడి సంయుక్త అరబ్ రిపబ్లిక్ రాయబారి విదేశాంగ కార్యదర్శిని దర్శించి చర్చలు జరిపారు.

పశ్చిమజర్మనీ విదేశాంగమంత్రి డా॥ షోడర్, శ్రీ నెహ్రూను కలుసుకొని సంభాషణలు జరిపారు.

భారత్-చైనా సరిహద్దు వివాదం:

తటస్థరాజ్యాల విస్తృత సమావేశం

టిటో సూచన: పొపొలిక్‌తో సమీతో ఆర్. కె. నెహ్రూ మంతనాలు

తెయిరో, నవంబరు 29. భారత్-చైనా సరిహద్దు వివాదం పరిష్కారానికి యుగోస్లావియా అధ్యక్షుడు మార్షల్ టిటో తటస్థరాజ్యాల విస్తృత సమావేశం జరగాలని శ్రీ నాసర్‌కు పంపిన సందేశంలో కోరినట్లు తెలుస్తున్నది.

ఈ సందేశాన్ని మార్షల్ టిటో తమ విదేశాంగ మంత్రిద్వారా శ్రీ నాసర్‌కు పంపించారు.

ఇప్పుడు కొలంబోలో ఏర్పాటు చేసిన తటస్థేషియా రాజ్యాల సమావేశం వల్ల చైనాపై ఒత్తిడితేవడం కష్టం అని, బెల్గ్రేడ్ మహాసభ పద్ధతి పెద్ద ఎత్తు సమావేశం జరిగితే చైనాకు కొంత జాగోదరం కావచ్చునని మార్షల్ టిటో ఇంగులు చేర్కొన్నట్లు తెలుస్తున్నది.

సమీతో నెహ్రూ చర్చ

ఈలోగా భారత విదేశాంగశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. కె. నెహ్రూ యుగోస్లావియా విదేశాంగ మంత్రితో మంతనాలు సాగించారు. అతిథ్యాతి ఆరబ్ రిపబ్లిక్ ప్రధాని శ్రీ అలీ సబ్రీని కలుసుకున్నారు.

శ్రీ సబ్రీని కలుసుకున్న వెంటనే శ్రీ నెహ్రూ తాను ప్రధానమంత్రి శ్రీ నెహ్రూనుంచి తెచ్చిన సందేశాన్ని ఆయనకు అందజేసినట్లు తెలుస్తున్నది.

నిన్న ఉదయం అధ్యక్షుడు శ్రీ నాసర్, ప్రధాని శ్రీ అలీ సబ్రీలు, యుగోస్లావియా విదేశాంగమంత్రిని కలుసుకు మాట్లాడారు. ఈ సందర్భంలో వీరు మార్షల్ టిటో ప్రతిపాదనలకు గూర్చి చర్చించినట్లు తెలుస్తున్నది.

భారత వ్యాయామంత్రి శ్రీ వి. కె. కృష్ణ నిన్న ఉదయమే కెయిరోలో దిగారు. అయితే ఈయనఎప్పుడు శ్రీ నాసర్‌ను కలుసుకునేది ఇంకా నిర్ణయం కాలేదు. కాని ఈరోజున కలుసుకోగలరని తెలుస్తున్నది.

యుగోస్లావ్ విదేశాంగమంత్రితో మంతనాలు పూర్తి అయినతర్వాత వెళ్లి శ్రీ నాసర్, శ్రీ సేన్‌ను చూడవచ్చునని అభిజ్ఞులు చేర్కొంటున్నారు.

కెయిరోలోని చైనా రాయబారి గూడా నిన్న ప్రధాని శ్రీ సబ్రీని కలుసుకున్నారు.

చైనాభారత పరిహద్దు వివాదాన్ని గూర్చి శ్రీ నాసర్ గతరాత్రి తమమంత్రి మండలితో చర్చించారు. అయితే ఆ చర్చలు ఏవిధంగా సాగింది బయటికి తెలియరావడంలేదు.

పెకింగ్‌లోని భారత దౌత్య సిబ్బంది కుటుంబాల ఖాళీ

శ్రీ చౌవన్‌లై "పరితాపం": చైనా చర్యకు ప్రతీకారమేనని బెనర్జీ జవాబు

పెకింగ్, నవంబరు 29: పెకింగ్‌లోని భారత దౌత్యసిబ్బంది కుటుంబాలను స్వదేశానికి పంపివేయటానికి ఏర్పాట్లు జరుగుతున్నాయన్న వార్తలు తివకెంతో 'వ్యథి' కలిగిస్తున్నాయని చైనా ప్రధాని శ్రీ చౌ-ఎన్-లై, యిక్కడి భారత దౌత్యప్రతినిధి డా॥ పి. కె. బెనర్జీతో యిష్టాగోష్ఠిగా మాట్లాడుతూ వ్యక్తంచేశారు.

ఆల్బేనియా జాతీయ దినోత్సవసందర్భంలో యిక్కడి ఒక హోటలులో జరిగిన విందులో వీరు కలుసుకున్నారు. వీరి సంభాషణ చాలామంది అతిథులకు కూడా వినిపించింది.

శ్రీ చౌ, యీ విందుకు హాజరైన పలువురు అతిథులతో సరదాగా మాట్లాడుతూ తిరుగుతూఉన్న సమయంలో శ్రీ బెనర్జీ కనిపించేసరికి ఆకస్మముగు అగి ద్విభాషి సహాయంతో సంభాషించారు. చైనా శాంతి ప్రతిపాదనలకు భారతదేశం అనుకూలమైన సమాధానాన్నే యిస్తుందని ఆశిస్తున్నానంటూ, యిక్కడి భారత దౌత్యసిబ్బంది కుటుంబాలు త్వరలో పెకింగ్ నుంచి తిరిగిపోతున్నాయన్న వార్తలు తివకెంతో పరితాపం కలిగించాయని చైనాప్రధాని చెప్పారు.

భారతదేశంలోని చైనా రాయబార కార్యాలయ సిబ్బంది కుటుంబాలు ఇటీవల ఢిల్లీనుంచి ఖాళీ అయినందుకు ప్రతిగా యీచర్య తీసుకోబడుతున్నదనీ ఆటా చేయటం న్యాయసమ్మతమేనని శ్రీ బెనర్జీ సమాధానం చెప్పారు.

భారతదేశంలో అనేకమంది చైనీయులు అరెస్టుకావటం మూలంగా అక్కడి చైనీయుల కుటుంబాలు వచ్చివేయటం న్యాయమేనని చైనా ప్రధాని అన్నారు.

"మీరుకూడా వెళ్ళిపోవాలనుకోవటంలేదుగదా?" అని శ్రీ చౌ అన్నారు.

ప్రధానమంత్రి నెహ్రూకు పంపటానికి తాను ఒకలేఖ సిద్ధంచేశానని, దానిని యీరాత్రికే శ్రీ బెనర్జీకి అందజేయటానికి తీరిక లేదనికూడా చైనా ప్రధాని చెప్పారు.

ఆయుధాల ఉత్పత్తి

భారత్‌కు అమెరికా ఆర్థిక సహాయం

న్యూఢిల్లీ, నవంబరు 28: తృతీయ ప్రణాళికలోని ప్రాజెక్టుల నిర్వహణకు ఆర్థికసహాయం యివ్వటానికిఅమెరికా వాగ్దానమివ్వటమేగాక ఆయుధాల ఉత్పత్తిని, రక్షణకు సంబంధించిన ఇతర ఉత్పత్తి అభివృద్ధి పరచటానికి కూడా అమెరికా ఆర్థికసహాయం యివ్వనున్నదని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

ఈ సహాయంలోని వివరాలు త్వరలో చర్చింపబడనున్నాయి.

కేంద్ర ప్రభుత్వోద్యోగుల పదవీ విరమణ వయస్సు 58 కి హెచ్చింపు

న్యూఢిల్లీ, నవంబరు 28: కేంద్ర ప్రభుత్వోద్యోగుల పదవీ విరమణ వయస్సును 55 నుండి 58 కు పెంచటానికి కేంద్రప్రభుత్వం నేడు నిశ్చయించింది.

ఒకటి లేక రెండు రోజులలో దీనికి యాంగశాఖ వివరాలతో కూడిన ఒక ఉత్తర్వును జారీచేస్తుందని తెలిసింది.

హిందూస్తాన్ మోటార్సుకు అమెరికా ఋణం

వాషింగ్టన్, నవంబరు 28: హిందూస్తాన్ మోటార్సు లిమిటెడ్‌కు అమెరికా లారీల ఉత్పత్తి నిమిత్తం 1 కోటి 58 లక్షల డాలర్లు అప్పు ఇచ్చింది.

రిజిస్టర్డు చిత్రకూట కొండ మూలికను, 11-12-62 పూర్ణిమవాడు పాల పాయసం (క్షీరం)లో తీసికుంటే దీర్ఘవ్యసంలోమ్ముడవటం, దగ్గు, పూపిరాడకపోవటం మొదలైన వని నివారణ. మరుగు. జాబులు: ఇంగ్లీషులో వ్రాయండి.
Manager, SHRI MAHATMA NAGA BABA AYURVEDASHRAM P.O. Chitrakot. U.P.

FROM MISSILES AND ROCKETS to misses and lockets...
Sel-Rex
Precious Metals Plating Processes to meet every requirement
for
★ ELECTRONICS INDUSTRY
★ NUCLEAR ENERGY INDUSTRY
★ DECORATIVE FIELD
★ GOLD and GOLD ALLOYS
★ SILVER ★ RHODIUM
★ PLATINUM ★ PALLADIUM
in collaboration with
Sel-Rex S.A. of Panama
Sel-Rex Corporation of U.S.A.
Electroplating Engineers S.A. of Geneva
Processes, chemicals, compositions & plant
Available from
RONUK INDUSTRIES LTD.,
11 ఎ, ఎల్లి సి రోడ్, బొంబాయి-18
టెలిగ్రాం: RONUKIND ఫోన్: 63550

THE PROVED TRACTOR
V/O TRAKTOROEXPORT MOSCOW
ఇండియాలో మిక్కిలి ప్రజాదరణపొంది పనియందు దిట్టఅనిపించుకొనిన-డిటి-14 బి, ట్రాక్టరును ఆధునిక రీతిని అభివృద్ధి పరిచి యు.ఎస్.ఎస్.ఆర్. ఇప్పుడు ప్రథమముగా అందజేయుచున్నది. ఈ ట్రాక్టర్లు పొదుపునందు, పనియందు యెంతో నమ్మదగినవి.
అభివృద్ధి పర్చబడిన ఈ కొత్త ట్రాక్టరు, అనేక కొత్తరకములతో, యెంత పొలమునకైనా లేక యెటువంటి పొలమునకైనా పెట్టుబడికి తగిన ఫలసాయమును ఇవ్వగలదు. రూపాయమారకం చెల్లింపులో దీనిని పొందవచ్చును. పూర్తి పరికరములతోను, అదన భాగములతోను పనిముట్లతోను ఇది సరఫరా చేయబడును.
ఉచిత శిక్షణ, ఇన్‌స్టలేషన్, సర్వీసులు:
రూపాయి విలువ చెల్లింపులో
కొత్త డిటి 14-బి
14 హా.ప. సోవియట్ డీసెల్ ట్రాక్టర్
ఏజెంట్లు:
మధ్యప్రదేశ్ బాడ్ ఇంజనీరింగ్ కం॥ ప్రై॥ లి॥ 42, జనపథ్, న్యూఢిల్లీ. (ఢిల్లీ, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, జమ్ము, కాశ్మీర్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్‌లకు)
భారత్ ఇండస్ట్రీస్ & కమర్షియల్ కార్పొరేషన్ చౌరంగి స్క్వేర్, కలకత్తా-1. (అస్సాం, మణిపూర్, త్రిపుర, ఒరిస్సా, బీహార్, పశ్చిమ బెంగాల్, ఆంధ్రప్రదేశ్‌లకు)
ది ఇండియన్ ఇంజనీరింగ్ & కమర్షియల్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ అల్రా బిల్డింగ్, 2 వ ఫ్లోర్, 121, మహాత్మా గాంధీ రోడ్, బొంబాయి-1. (మధ్యప్రదేశ్, పెన్సూరు, గుజరాత్, మహారాష్ట్రకు)
నేషనల్ ఇంజనీరింగ్ కం॥ (మద్రాస్) ప్రై॥ లి॥ పి. బి. బాక్స్ నెం. 1616; 379, నేతాజీ సుభాష్‌చంద్రబోస్ రోడ్, మద్రాసు. (మద్రాసు, కేరళంకు)
ట్రేడ్ రిప్రజెంటేషన్ ఆఫ్ ది యుఎస్ఎస్ఆర్ ఇన్ ఇండియా న్యూఢిల్లీ-2.
ప్లాట్ నెం. 6 & 7 బ్లాక్ 50-5- న్యాయమార్గ్, చాణక్యపురి.
బొంబాయి బ్రాంచి 46, పెడర్ రోడ్ | మద్రాస్ బ్రాంచి 50-ఎ, సెయింట్ మేరీస్ రోడ్, ఆల్వార్‌పేట | కలకత్తా బ్రాంచి 1, లిన్ సే స్ట్రీట్ రోడ్
INTERADS T-66

మంచి నాణ్యమైన పర్నిచరుకు
CROMELINE MANUFACTURING
క్రోమ్‌లైన్ ఫోల్డింగ్ పర్నిచరును కొనండి

COMMON COLD IS NO MORE A PROBLEM
Joshina
జోషినా త్వరగా శాశ్వతమైన నివారణ నిచ్చును. ఒడ్డకపు నొప్పులను, జ్వరలక్షణములు తగ్గించును. త్వరగా జలుబు నుండి కాపాడుకొనుటకు శరీరమునకు తగిన శక్తినిచ్చును.
Hamdard Laboratories DELHI · Kanpur · Patna

లిప్టన్ LAOJEE లావోజీ టీ
LIPTON'S LAOJEE THE DUST TEA FOR THE HOTEL
లావోజీ టీ LAOJEE కమ్మదనమునకు ఎక్కువ దిగుబడికి

కోలారు బంగారు గనులు

కేంద్రానికి స్వాధీనం

(స్వకీయ విలేఖరి)

బెంగుళూరు, నవంబరు 28. కోలారు బంగారుగనులను దేశంలో 1 వ తేదీన కేంద్రప్రభుత్వానికి మైసూరు ప్రభుత్వం స్వాధీనంచేస్తుందని ముఖ్యమంత్రి శ్రీ ఎస్. నిజలింగప్ప నేటిసాయంత్రం యిక్కడ చెప్పారు.

బంగారు గనుల యాజమాన్యంగల మైసూరు ప్రభుత్వానికి భూమిపన్నుగా ఫంటుందనీ, రాయల్టీకూడా పొందగలదు వుంటుందనీ, బంగారుగనులను కేంద్రానికి స్వాధీనం చేసివేయటం మైసూరు ప్రభుత్వం కు శ్మ కోట్లు గరిష్టంగా పొందుతున్నదని మైసూరు ముఖ్యమంత్రి చెప్పారు.

గంటల పంచాంగం

శ్రీ శుభకృతు సం॥ మార్గశిర శు॥ తదియ 1962 సం॥ నవంబరు 30 శుక్రవారం శు॥ తదియ ప॥ 1-57. సూర్యోదయ రా॥ 1-40; వర్జ్యం ప॥ 10-51 ల 12-30 తు॥

శు॥ చవితి డిసెంబరు 1 శనివారం శు॥ చవితి ప॥ 1-51; ఉత్తరాషాఢ రా॥ 1-58; వర్జ్యం ప॥ 9-46 ల 11-23 తు॥; వర్జ్యం తె॥ 5-57 ల

ఆంధ్రపత్రిక

ఒడుపులేయని తుమువరించిన
పరపర యప్రియము తన మనంబున కగు దా
పొరులకు నవి సేయుకునికి
పరాయణుడు పరిమవర్జిపథము కెల్లన్
(మహాభారతము)

శ్రీ శుభకృతు నం॥ మార్గశిర శు॥ తదియ
శుక్రవారం

ఆయుధసహాయం

చైనా దురాక్రమణ నెదుర్కొనేందుకు అవసరమైన ఆయుధ సామగ్రి సరఫరాకు బ్రిటన్ భారత ప్రభుత్వాల మధ్య ఒడంబడిక కుదరడం హర్షించ తగ్గ విషయం. అమెరికాతోకూడా మనం ఇలాంటి ఏర్పాటు చేసుకుని ఉన్నాం. అయితే అది ఇదివరకటినుంచీ ఉన్న దేగాని, ఈ మాదిరి కొత్త ఒప్పందంకాదు. 1951 మార్చి 7, 16 తేదీలలో ఉత్తర ప్రత్యుత్తరాలద్వారా వాషింగ్టన్‌లో కుదుర్చుకుని ఆ తరువాత 1958 ఏప్రిల్ 16, డిసెంబర్ 17 తేదీలలో న్యూఢిల్లీలో ఉత్తర ప్రత్యుత్తరాల ద్వారా సవరించుకోబడిన ఒప్పందం క్రిందనే, మనకు కావలసిన ఆయుధాల విక్రయానికి అమెరికా సమ్మతించింది

బ్రిటన్ అమెరికాలతో కుదుర్చుకున్న ఈ ఒప్పందాలలో చాలాపోలిక లున్నప్పటికీ, ప్రధానమైన తేడా కూడా ఉన్నది. బ్రిటన్ ఒప్పందం పూర్తిగా అరువు కవులు పద్ధతికి చెందినది. ఒక పరిమితి వరకు మనం డబ్బు చెల్లించ సక్కర లేకుండా కావలసిన ఆయుధాలు పొందవచ్చు. పై పెచ్చు ఆ ఆయుధాలను మన దేశానికి చేరవేసే బాధ్యతకూడా బ్రిటన్ దే. అవసరం తీరిపోగానే మనకు అక్కర లేదనుకున్న ఆయుధాలను బ్రిటన్‌కు తిరిగి ఇచ్చివేయవచ్చు. విజంగా ఈ ఆపత్సమయంలో మన స్థితిని గమనించి, ఇప్పటికిగాని, ఇకముందుగాని మనకు ఎటువంటి భారము లేకుండా బ్రిటన్ ఇలాంటి ఉదారమైన పరతులు అంగీకరించడం ప్రశంసనీయం.

పోతే పాశ్చాత్యులంటే మనలో అనుమానం చేసే వారు విమర్శించడానికి వీలైన రెండు పరతులు ఈ ఒప్పందంలో ఉన్నవి. అవి (1) తమకిచ్చిన ఆయుధాలను పరులకు బదిలీ చేసేముందు భారత ప్రభుత్వం బ్రిటన్ అనుమతి పొందాలి. (2) ఈ ఆయుధాలను ఏ విధంగా ఎవరిపై ఉపయోగిస్తున్నదీ తనిఖీ చేసేందుకు బ్రిటిష్ సైనికమిషన్ సిబ్బందికి అవకాశం కల్పించాలి. అమెరికాతో చేసుకున్న ఏర్పాటులో కూడా ఇలాంటి పరతులకు మన ప్రభుత్వం అంగీకరించింది. ఆయుధాలివ్వడమే వారివంతు, అవి మనం ఏం చేసుకుంటేనేం అని వాదించి ప్రయోజనం లేదు. ఇవి మనం చాలామటుకు ఉచితంగా పొందుతున్న ఆయుధాలు; చైనా దురాక్రమణ నెదుర్కొనేందుకని, పాశ్చాత్యులిస్తున్న ఆయుధాలు. వీటిని కొనుక్కోగల తాహతు లేనప్పుడు, కొనుక్కుందామన్నా ఇటువంటి ఆయుధాలు ఇంకెక్కడా దొరకని స్థితిలో ఉన్నప్పుడు, ఈ పరతులకు ఒప్పుకోడంకన్నా మార్గంలేదు. పైగా ఈ పరతులు మనపేదో కింద పరచాలని పెట్టినవిగావు. భారత్ కిస్తున్న ఆయుధాలు తమపైనే ప్రయోగింపబడతాయని పాకిస్తాన్ సాగిస్తున్న దుష్ప్రచారాన్ని నమ్ము చేయడంకోసం, హామీలతో సేగాక, ఒడంబడిక ద్వారా బ్రిటన్ అమెరికాలు తమ నీజాయితీని నిరూపించడం కోసం ఉద్దేశించినవే.

నిజానికి ఇటువంటి ఒప్పందాలతో నిమిత్తం లేకుండానే, పాశ్చాత్య రాజ్యాలనుండి మనకు తగినంత ఆయుధ సహాయం లభిస్తున్నది. ఇంకా ఎంత కావాలన్నా లభిస్తుందనడంలో సందేహంలేదు. అయితే ఒకే ఒడంబడికే అంటూ ఉన్నప్పుడుగాని, ఎవరినుండి ఏయే రకాల ఆయుధాలు ఎంతెంత లభించగలవో నమ్మకంగా ముందుగా మనకు తెలియడం సాధ్యపడదు; అంతేగాక సహాయంచేసే రాజ్యాలుకూడా ఒక పద్ధతిలో ఒక పరిమితిమేరకు సప్లయిచేయాల్సిన బాధ్యత గుర్తెరగడానికి ఒడంబడికే ఉండడం అవసరం. కాబట్టి బ్రిటన్ అమెరికాలతో చేసుకున్నట్లు, సహాయ మివ్వజూపిన ఇతర రాజ్యాలతోకూడా విడివిడిగా తగు ఒప్పందాలు చేసుకోడం మంచిదనిపిస్తోంది. 'ఇకమీదట ఇతరులెవరూభారత దేశంపై కన్నువేయడానికి వీలు లేనంతగా భారత రక్షణ బలాలను అభివృద్ధి పరుస్తాం,' అని ప్రధానమంత్రి ప్రకటించారు; దేశీయాంగమంత్రి శ్రీ శాస్త్రి కూడా మొన్న ఇదేమాట అన్నారు. ఈ హామీలను ఆచరణలోపెట్టి లక్ష్యాన్ని సాధించడం పైనే ఇప్పుడు దృష్టి కేంద్రీకృతం కావాలి. సైన్యానికి కావలసిన సర్వవిధ నవీనఆయుధాలు పాశ్చాత్య రాజ్యాలనుండి భారీఎత్తున లభిస్తాయన్న భరోసా చిక్కింది. ధన, కనక, వస్తు రూపంలో కావలసిన అర్థబలాన్ని ప్రజలు సమకూరుస్తున్నారు. పోతే, ఇక మనం ఆలోచించవలసిందల్లా సైనిక సంఖ్యాబలం పెంచడం విషయమే. చైనా నెదుర్కొని జయించాలంటే భారత దేశానికి కనీసం 20 లక్షల సైన్యం కావాల్సి ఉంటుందని అమెరికన్ నేనాని అంచనా. ఆ అంకెను లక్ష్యంగా పెట్టుకొని ప్రయత్నించడం అవసరం. యుద్ధరంగములో కెరటాలు కెరటాలుగా వేలాది సైనికులను గుప్పించడం చైనా యుద్ధతంత్రంలో ప్రధానాంశం. మనం కూడా అలా గుప్పించగల స్థితిలో వుండాలి.

విజయవాడ మున్సిపల్ వైస్ ఛైర్మన్

ఏకగ్రీవంగా శ్రీ దళవాయి సుబ్బరామయ్య ఎన్నిక

విజయవాడ, నవంబరు 28: నేటి ఉదయం జరిగిన విజయవాడ పురపాలక సంఘం ప్రత్యేక సమావేశంలో శ్రీ దళవాయి సుబ్బరామయ్య (కాం) పురపాలక సంఘం ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సమావేశానికి ఛైర్మన్ శ్రీ ఎస్.ఎం.ఎ. ఖుద్దూస్ అధ్యక్షత వహించారు. శ్రీ సుబ్బరామయ్య పేరును శ్రీ ఎస్. శివరామకృష్ణయ్య ప్రతిపాదించగా శ్రీ టి. నరసయ్య బలపరిచారు. సమావేశానికి మొత్తం 61 మంది కౌన్సిలర్లలో 30 మంది హాజరయ్యారు. ఉపాధ్యక్షులుగా ఎన్నికైనందుకు శ్రీ సుబ్బరామయ్యను కాంగ్రెసువర్గం నాయకులు, ప్రతిపక్షం వారూ అభినందించారు.

రక్షణ సేనాదళం: పంజాబ్ స్త్రీలకు శిక్షణ

ముఖ్యమంత్రి వెల్లడి

చండీగఢ్, నవం 27. పంజాబ్‌లో పౌర రక్షణ, హోంగార్డులు, రక్షదళాలకు 2 లక్షల మంది స్త్రీలను శిక్షణ యివ్వబడుతుందని గవర్నర్‌లో ఈ స్త్రీలతో కలిసి మొత్తం 20 లక్షలమందికి శిక్షణ యివ్వబడుతుందని ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్‌సింగ్ కైరాన్ పత్రికా ప్రతినిధులకు వెల్లడించారు.

శిక్షణ యివ్వటం ప్రారంభించి వున్నారని వారు తెల్పారు. ఈ లక్ష్యాన్ని త్వరలో సాధించటానికి వివిధ ఘట్టాలతో కూడిన ఒక కార్యక్రమం రచింపబడుతున్నదని వారు తెల్పారు.

లావోస్‌లో సైనిక బలాల విలీనం

వివిధపక్షాల మధ్య ఒప్పందం

వియంతియాన్, నవంబరు 28: లావోస్ మిశ్రమమంత్రి వర్గంలోని మూడు రాజకీయ పక్షాలవారు సైనిక బలాల విలీనీకరణపై ఒక ఒప్పందానికి వచ్చారని నేడు ఇక్కడ ప్రకటన వెలువడింది.

శ్రీ నంబూద్రిపాద్ విడుదల

న్యూఢిల్లీ, నవంబరు 28: భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్‌ను నేడు ఢిల్లీ జిల్లా మేజిస్ట్రేటు శ్రీ ఎస్. జి. బోస్, మల్లిక్ విడుదల చేశారు.

శ్రీ నంబూద్రిపాడ్ భారత రక్షణ నూత్రాలక్రింద నవంబరు 22 న నేడీవ అరెస్టు చేయబడ్డారు.

దిమోగ్, నవంబరు 28: పెద్దగొండ్స్ మాజీ రాణి (ప్రిన్సెస్ విల్ హెల్ మీనా మృతిచెందారని నేడు ఇక్కడి అధికారికంగా ప్రకటించారు.

1962-63 లో బియ్యానికి "కొనుగోలు ధరలు"

భారతప్రభుత్వ నిర్ణయం: తగినంత మొత్తాన్ని నిలువచేయటానికి సంకల్పం

న్యూఢిల్లీ, నవంబరు 29: 1962-63 సీజన్‌కు బియ్యానికి "కొనుగోలు ధరలు" నిర్ణయించాలని భారత ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ ధరలను కేంద్ర ఆహార వ్యవసాయ శాఖ యిప్పుడు మదింపు వేస్తున్నది. వీటిని త్వరలో ప్రకటిస్తారు.

బియ్యపు రవాణాపై ఆయా మండలాలలో రకరకాల నిర్బంధాలున్నందువల్ల, బియ్యపు సేకరణకు (పాయ్యారీ మెంటు) ప్రభుత్వం యిస్తున్న రేటు ఒక గ్రామానికి మరొక రూపాయికి వేడాలున్నందువల్ల, గిడ్డంగుల వసతులలో మార్పిడి, బియ్యానికి రవాణాసౌకర్యముగా ఒకే విధమైన కొనుగోలుధర నిర్ణయించేందుకు వీలుండేగు. కాబట్టి వివిధమండలాలకు వేరువేరు కొనుగోలు ధరలు ఉంటాయి.

కొనుగోలు ధరలను ప్రకటించటంతో పాటు, బియ్యాన్ని కొనగోలు చేయటానికి చేయవలసిన ఏర్పాట్లు విషయమై కూడా ప్రభుత్వం ప్రకటిస్తుంది.

1962-63 సీజన్‌లో యీ పథకాలు బియ్యపు ధరలకు శుద్ధకలుగుతాయని చెబుతున్నారు. ఉత్పత్తిదారులు బియ్యాన్ని 'నిక్షేపమైన ధరలకు' అమ్ముకోకుండా నివారించి, ప్రభుత్వం తగినంత బియ్యాన్ని నిలవచేయటానికి కూడా యీ చర్య తోడ్పడుతుంది.

1962-63 పంటకు కనీసపు ధరను నిర్ణయించే విషయాన్ని ప్రభుత్వం ముందుగానే పరిశీలించి చిత్రాలను చలనం ప్రారంభంకావటానికి పూర్వం ఒక ప్రకటన జారీచేయబడుతుంది.

కొనుగోలు ధరలను నిర్ణయించటానికి యిప్పటికు తీసుకొంటున్న యీ చర్యలు సరి పండించే రైతు తన ఉత్పత్తికి త్వరలో నిర్ణయింపబడనున్న బియ్యపు ధరలకు అనుగుణమైన ధరను పట్టటానికి అవకాశం ఉంటుంది. ఒకవేళ ఏ మండలంలోనైనా యీ విధానం అనుసరించిన పద్ధతిలో జరుగుతున్నట్లు కనిపిస్తే, ధాన్యానికి తదనుగుణమైన ధరను నిర్ణయించవలసినదిగా రాష్ట్రాలను కోరటంజరుగుతుంది. అధిక ప్రకారం బియ్యపు మిల్లులు, ఉత్పత్తిదారులకు చెల్లిస్తాయి.

ప్రస్తుత అసాధారణ పరిస్థితులలో ఎలాంటి కృషిపరిస్థితులనైనా ఎదుర్కొనటానికి వీలుగా ప్రభుత్వం తమ ఆధీనంలో బియ్యాన్ని అధికంగా నిలవ చేయటానికి ఎక్కువ పాధాన్యం యిస్తున్నది. రైతులు, మిల్లర్లు, బియ్యపు వ్యాపారస్థులు, యీ విషయంలో ప్రభుత్వంతో బుద్ధిపూర్వకంగా సహకరించి పోరాడ ధరలకు (పాయ్యారీ మెంట్ రేట్లు) తగినంత మొత్తాన్ని లభింపజేస్తారనే ప్రభుత్వం ఆశిస్తున్నది. ఈ సప్లయిలను అవసరమైన మేరకు, స్థానిక అవసరాలకు లభింపజేసేమిగతా మొత్తాన్ని, కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉంచుకోవటమే యిందులోని ఉద్దేశ్యము. ఈ మిగులు నిలవలకు అత్యవసర పరిస్థితుల్లోను, యితర లోటు ప్రాంతాల అవసరాలను తీర్చటంలోను వినియోగిస్తారు.

న్యూఢిల్లీ, నవంబరు 28: లోక్ సభ సభ్యుడు శ్రీ కె. ఆనందన్ నంబియార్ మద్రాసు కార్మిక శాఖ మంత్రి శ్రీ ఎ. ఎస్. కె. అయ్యంగార్‌ను, మద్రాసు పోలీసులు నేటి ఉదయం ఇక్కడ అరెస్టు చేశారు.

యుద్ధఖైదీలపట్ల చైనా వైఖరి

రెడ్‌క్రాస్ సంఘం సమాధానం రాగానే పెకింగ్‌కు దూత: లోక్‌సభలో చవన్ ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 28: చైనా ఆధీనంలోవున్న భారతీయ సైనికులు, అధికారులపట్ల ప్రదర్శించే వైఖరిగురించి వివరాలు తెలుసుకునేందుకు అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సహాయాన్ని అర్థించామని రక్షణమంత్రి శ్రీ వై. బి. చవన్ నేడు లోక్ సభలో శ్రీ యశ్‌పాల్ సింగ్ (ప్రభుత్వ స్వల్పవ్యవధి ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

"ఈ విషయమై చైనాప్రభుత్వానికి రెడ్‌క్రాస్ వ్రాసివున్నది. సమాధానం అందగానే ఒక ప్రతినిధిని పెకింగ్‌కు పంపిస్తుంది."

అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ ఇలా అన్నారు:

"జెనీవా సూత్రాలకు చైనా బద్ధురాలు. 1957లో ధృవపరచిందికూడాను. అయితే కొన్ని పరతులు పెట్టారు. భారత సైనికులపట్ల జెనీవా సూత్రాలను వర్తింపజేయడం గురించి ఇంతవరకు ఎట్టి శిబిరాలు రెడ్‌క్రాస్‌కు అందలేదు."

"మన ఆధీనంలో చైనా సైనికులు ఎవరూ లేరు."

"చైనా ఆధీనంలోవున్న మన సైనికులలో ఎందరు గాయపడివున్నదీ మనకు తెలియదు."

ఇంద్రజిత్‌గుప్త: భారతీయ సైనికుల ఆరోగ్యం, యోగక్షేమాలు మాట్లాడుతూ తెలుసుకో దలిచారా? లేక యుద్ధప్రకటన జరుగలేదు గనుక వారి విడుదలను కూడా ప్రయత్నిస్తున్నారా?

జవాబు: విడుదలవిషయం ఆలోచించలేదు. యుద్ధప్రకటన జరక్కపోయినా, కొనీవా సూత్రాలు ఇతర సంఘర్షణలకు కూడా వర్తిస్తాయి.

"తిరిగివచ్చిన చైనీయ సిబ్బందినుంచి ఖైదీలకిలభించిన వర్తమానం ఏదీ అందలేదు."

చైనా ఆధీనంలో 927 మంది భారతీయ సైనికు లున్నారని ఈనెల 16 న పెకింగ్ ప్రకటించివున్నది.

సీలావద్ద ప్రతిఘటన

పాల్ ఆడమ్సు ప్రశంస

న్యూఢిల్లీ, నవంబరు 27: నీఫా రంగంలో సీలా కనుమవద్ద భారతీయ సైన్యం పాదాసోపేతమైన ప్రతిఘటన ఇచ్చిందని తమకు దృఢనిశ్చయం కలిగినట్లు అమెరికా ప్రతినిధిబృందం సైనిక విభాగం ఉన్నతాధికారి శ్రీ పాల్ డి. ఆడమ్సు నేడు ఒక ప్రకటనలో తెలిపారు. నీఫాప్రదేశం నుంచి వచ్చిన సైనికులు తమ స్వంత ఆయుధాలతో పోరాడినట్లు తెలిసిందని, ఇప్పుడు వారు తిరిగి సీలా వద్ద ఆక్రమించుకోవాలని కోరుతున్నారని, ప్రకటించారు.

నీఫాలోని భారతీయ సైన్యం, పరిస్థితులు, స్వయంగా పరిశీలించిన పిదప ఇచ్చిన ఈ ప్రకటనలో ఇంకా ఇలా పేర్కొన్నారు.

"ప్రపంచంలో అనేకచోట్ల భారతీయ సైన్యాన్ని, వారు పోరాడే తీరును నేను గమనించి వున్నాను. ప్రస్తుత సమయంలో వారు శాంతి స్థితిలో వుండగా ఆకస్మాత్తుగా దురాక్రమణకు గురియైనవారివలె వున్నారు. ఇటువంటి ఆకస్మిక దాడులలో ఏ సైన్యమైనా కాస్త వెనుకకు తగ్గక తప్పదని నిరూపితమైనది."

"ప్రపంచానికి సైన్యపు అవసరమైన పర్వత ప్రాంతాలలో పోరాడుతున్న భారత సైన్యాలు చాలా దూరం చేయబడి వున్నాయి. ఒక రంగానికి మరో రంగానికి మధ్య మైళ్ల దూరం వున్నది. ఇది నిజంగా ఏ సైన్యానికయినా చాలాగడ్డు సమస్యే."

దేశరక్షణ బిల్లు: లోక్ సభ ఏకగ్రీవ మోదం

శాసనాన్ని కఠినంగా, న్యాయంగా అమలుపరుస్తామని దాతార్ హామీ

న్యూఢిల్లీ, నవంబరు 28: భారత రక్షణ బిల్లును లోక్ సభ నేడు ఏకగ్రీవంగా ఆమోదించింది.

అవసర పరిస్థితి కాలంలో దేశరక్షణకు (ప్రజాక్షేమానికు భద్రతకు పరిరక్షణకు ప్రభుత్వానికి విస్తృతాధికారాలు యీబిల్లులో యివ్వబడినవి.

సభలో అన్ని పక్షాలవారు బిల్లును బలపరుస్తూ, చైనా దురాక్రమణ దారులను భారత భూభాగంనుండి తరిమివేయడంలో దేశమంతా ప్రభుత్వానికి అండగా నిలుస్తుందని హామీయిచ్చారు.

దేశీయాంగ వ్యవహారాల శాఖాధిపతి శ్రీ బి.ఎన్. దాతార్ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించినందుకు అధిక కృతజ్ఞతను తెల్పుతూ, యీబిల్లు ద్వారా యివ్వబడిన అధికారాలను కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు సమర్థనీయంగా, వివేకంగా వ్యాయ పద్ధతిలో ఉపయోగిస్తామని హామీయిచ్చారు. జాతీయతిరేక శక్తులపై కఠినంగా చర్య తీసుకోబడుతుందని హెచ్చరించారు.

"యుద్ధక్షేత్రపు మరణంగా పరిణమించేందుకు ఈబిల్లు విబంధనలు (రూపు ప్రభుత్వం చాలా నిర్మాణాత్మకమైన తీరుకు తీసుకోవలసి వుంటుంది. రక్షణ మంత్రిత్వశాఖ రక్షణను సమర్థవంతంగా అమలుపరుస్తున్నది. పౌర పరిపాలనాశాఖను కట్టుదిట్టం చేయవలసి వున్నది. గమనించే యీ బిల్లు గురించి తెచ్చాము. అవసరపరిస్థితి అవసరాలకు అణుగుణంగా ప్రభుత్వం యీ బిల్లు ద్వారా ఒసంగబడిన అధికారాన్ని అన్ని స్థాయిలలో న్యాయమైనంతవరకు న్యాయసమ్మతంగా వినియోగిస్తుంది.

శత్రువును తరిమివేసి, ప్రజల్లో ధైర్యస్థయిర్యాలు నెలకొల్పటానికి ఒక్క ప్రభుత్వపన్ను మాత్రమే వారిది. ఇంగువకు అన్ని పదార్థాల ప్రజాస్థితి, సహకారము యువ్యము. ఈ పరిస్థితి సమయంలో ఏదీ ఎలావున్నా, శ్రద్ధవుపై మనమంతా, ఒకటిగా వుంటామని నా విశ్వాసము.' అని శ్రీ దాతార్ అన్నారు.

ద్వితంత్రపార్టీ నాయకుడు శ్రీ ఎస్. జి. రంగా మాట్లాడుతూ దేశాభిమానంచేత పార్లమెంటు యీ బిల్లును ఆమోదింపవలసి వస్తున్నదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాజకీయ, పార్టీ స్వార్థాలకు లోబడక, యీ బిల్లును ఏ భావంతో చట్టం చేస్తున్నారో ఆ భావంతోనే అమలు జరుపుతారని ఆశిస్తున్నామన్నారు.

"ఏ ప్రభుత్వానికైనా యింతటి అధికారమివ్వడం చాలా ప్రమాదకరమైన విషయము. కాని, ప్రస్తుత అవసర పరిస్థితిలో, దేశసుస్థిరతకు, ఉనికికి నిర్భయమే మరింత గొప్ప ప్రమాదాలను అధిగమించేందుకు యింతటి అధికారాన్ని ప్రభుత్వానికి యివ్వడం అవసరము" అని శ్రీ ఎస్.జి. రంగా అన్నారు.

ఈ బిల్లుపై జరిగిన చర్చలో కమ్యూనిస్టుపక్షం ఉపనాయకుడు శ్రీ హెచ్. ఎన్. కుంజ్రు, శ్రీ హెచ్. వి. కామత్ (వి. ఎస్. పి), శ్రీరామసేవక్ యాదవ్ (సో), శ్రీ మహావీర్ త్యాగి, శ్రీమతి యశోదా రెడ్డి, శ్రీ పి. వి. నాయక్, శ్రీమతి సంగం లక్ష్మీబాయి, శ్రీ శ్యామ్‌లాల్ మరాఠా (కాంగ్రెసు), శ్రీ లెఫ్టినెంట్ సింగ్ (జన), శ్రీ కాళీరామ్‌సింగ్, శ్రీ ప్రకాశ్‌వీర్ శాస్త్రి (ఇ) గార్లు పాల్గొన్నారు.

గత 12 సంవత్సరాలలో

చైనా భారత్ సంబంధాలు

1947

ఆగస్టు 15: భారత దేశానికి స్వాతంత్ర్యం లభించింది. భారతదేశ పరిపాలనాధికారాన్ని తొలి స్వతంత్ర ప్రభుత్వం బ్రిటిష్ ప్రభుత్వం నుండి తీసుకున్నది.

కొత్త ప్రభుత్వానికి టిబెట్‌లో కొన్ని హక్కులు సంక్రమించాయి. టిబెట్‌లో బ్రిటిష్ జాతీయులు ఏదైనా నేరంచేస్తే అచటి భారత వ్యాపారప్రతినిధులు వారిని విచారించి, భారతచట్టాల ననుసరించి శిక్షించేవారు.

ఆత్మసంరక్షణార్థం, ఇతర బ్రిటిష్ జాతీయుల రక్షణకు సాయుధ అంగరక్షకులను నియమించేఅధికారం వ్యాపార ప్రతినిధులకు ఉన్నది. వారు గాంగ్‌టాక్ నుండి యాటంగ్, గ్యాంట్సేలవరకు టెలిగ్రాఫ్, టెలిఫోను మార్గాలను నడిపేందుకు తంతి, తపాలా లభినులను నడిపేవారు. భారతప్రభుత్వానికి టిబెటులో 11 విశ్రాంతి భవనాలు కూడా ఉండేవి.

1949

అక్టోబరు 1: చైనా పీపుల్స్ రిపబ్లిక్ అవతరించింది.

డిశంబరు 30: భారతప్రభుత్వం చైనా ప్రభుత్వాన్ని అధికారరీత్యా గుర్తించింది. చైనాను గుర్తించిన రాజ్యాలలో భారతదేశమే మొదటిది.

1950

ఆగస్టు 13: చైనా—టిబెట్ సంబంధాలను శాంతియుత సంప్రతింపులద్వారా సవరించుకోవాలని భారతప్రభుత్వం చైనాను కోరింది.

ఆగస్టు 21: టిబెట్ సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోవటానికి చైనా—భారత్ సరిహద్దును స్థిరపరచటానికి చైనా ప్రభుత్వం తన అభీష్టాన్ని ప్రకటించింది.

ఆగస్టు 24: టిబెట్ విషయంలో చైనాకుగల ఉద్దేశాలకు పార్లమెంటులో వివరించి, భారతప్రభుత్వం లేఖ వ్రాసింది. భారత, టిబెట్ దేశాలమధ్య గుర్తించబడిన సరిహద్దును ఎవరూ అతిక్రమించరాదనికూడా భారత్ హెచ్చరించింది.

సెప్టెంబరు 19: సమితి సర్వప్రతినిధుల సభకు హాజరైన భారత ప్రతినిధివర్గం సమిరిలో చైనాకు ప్రాతినిధ్యం ఉండాలని విజ్ఞప్తి చేసింది.

అక్టోబరు 7: చైనాసేనలు టిబెట్‌లో ప్రవేశించాయి.

అక్టోబరు 21: ఈ సర్వ సమితిలో చైనాప్రవేశాన్ని కొంతకాలం వెనక్కి నెడుతుందని భారత సరిహద్దులో అశాంతి, అల్లర్లను రేపుతుందని భారతప్రభుత్వం చైనాకు తెలియజేసింది.

అక్టోబరు 30: టిబెట్‌లోని చైనా ఉనికికి నిదర్శనాలైన విదేశీయుల ప్రభావానికి భారత గురిఅయ్యిందని చైనా ప్రభుత్వం భారత ప్రభుత్వాన్ని విమర్శించింది.

నవంబరు 1: భారతప్రభుత్వం చైనా ఆరోపణలకు విస్మయం ప్రకటించింది. ఈ సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని మాత్రమే తాము కోరుతున్నట్టు భారత నాయకులు వెల్లడి చేశారు.

1951

ఫిబ్రవరి 1: సమితి సర్వప్రతినిధి సభలో చైనాను కొరియాలో దురాక్రమణ చేసినట్టు తీర్మానించే తీర్మానానికి భారత దేశం ప్రతికూలంగా వోటు చేసింది.

సెప్టెంబరు 8: సాన్‌ఫ్రాన్సిస్కోలో 49 రాజ్యాలు జపాన్‌తో శాంతి ఒప్పందం చేసుకున్నాయి. భారత్ ఆ సమావేశంలో పాల్గొనక పోవటానికి కల కారణాలలో ఒకటి చైనాకు ఆ సమావేశంలో స్థానం లేకపోవటం.

నవంబరు 14: సమితిలో చైనాకు ప్రాతినిధ్యం ఇవ్వాలని భారతదేశం మళ్ళా విజ్ఞప్తి చేసింది.

1952

అక్టోబరు 25: సమితిలో చైనాకు ప్రాతినిధ్యం ఇవ్వటానికి పెకింగ్ ప్రభుత్వమే తగినదని భారతదేశం పునరుద్ఘాటించింది.

మే 15: సమితిలో కొరియాసంగురించి భారతదేశం ప్రవేశపెట్టిన తీర్మానం కొరియా యుద్ధ ఖైదీల సమస్యను గురించి చైనా దృక్పథాన్ని వెల్లడిచేయటానికి ఉద్దేశింపబడిందని ప్రధాని శ్రీ నెహ్రూ ప్రకటించారు. ఈ తీర్మానం అత్యధిక సంఖ్యాబలంతో ఆమోదింపబడింది.

జూన్ 8: సమితి తీర్మానాన్ని సముచితంగా అమలుజరపటానికి తటస్థ రాజ్యాల పరిశీలకసంఘం ఏర్పాటు చేయబడింది. భారతదేశం ఈ సంఘానికి అధ్యక్షత వహించటానికి అంగీకరించింది.

సెప్టెంబరు 28: సీఫుల్స్ చైనాకు సమితిలో ప్రవేశం ఇవ్వాలని భారత్ సలహా నిచ్చింది.

డిశంబరు 31: పెకింగ్‌లో భారత్, టిబెట్ సంబంధాలను గురించి సంప్రతింపులు ప్రారంభమయ్యాయి. ఇందుకు భారత ప్రభుత్వమే కారణం. ఆపరిష్కృతంగాఉన్న సమస్యల నన్నిటిని పరిష్కరించుకుంటే పరస్పర సంబంధాలు మరింత బాగుపడతాయనేఆశతో భారతప్రభుత్వం ఈ చర్య తీసుకున్నది.

1954

ఏప్రిల్ 29: టిబెట్, భారత దేశాల మధ్య వ్యాపార ఒప్పందంపై సంతకాలు జరిగాయి. భారతదేశం టిబెట్‌లో తనకు లభించిన హక్కులను రద్దు చేసుకున్నది. టిబెట్‌ను చైనా ప్రాంతంగా గుర్తించింది. ఈ వ్యాపార ఒప్పందం 8 ఏళ్ళవరకు అమలులో ఉండాలి. యాటంగ్, గ్యాంట్సేలలోని భారత సైన్యాల సైన్యాలు తొలగింపు, టిబెట్‌లోని భారత ప్రభుత్వ విశ్రాంతి భవనాలు, తంతి, తపాలా, టెలిఫోను శాఖలను చైనాప్రభుత్వానికి బదిలీచేసే విషయాలపై రెండు ప్రభుత్వాల మధ్య లేఖలు నడిచాయి.

జూన్ 25: శ్రీ చౌ—ఎన్—లై అధికార పర్యటనార్థం న్యూఢిల్లీ చేరుకున్నారు.

జూన్ 28: పంచశీల సూత్రాలను పునరుద్ఘాటిస్తూ, రెండు దేశాలమధ్య కల మన్నేహ సంబంధాలపట్ల విశ్వాసాన్ని ప్రకటిస్తూ, భారత్ చైనా ప్రభుత్వాలు సంయుక్త ప్రకటనచేశారు.

జూలై 17: ఉత్తరప్రదేశ్‌లోని బారాహోతీ (చైనీయులు దీనిని డెప్సాంగ్ అన్నారు) లో భారత సేనలు ఉన్నవంటూ, చైనాప్రభుత్వం అక్షేపణ తెలియజేసింది. భారతభూమిలో ఒక భాగం తమదంటూ చైనా తెల్పటం ఇదే మొదటిసారి.

ఆగస్టు 27: భారతసేనలు టిబెట్ ప్రాంతంలో ప్రవేశించలేదంటూ, చైనా ఆరోపణను ఖండిస్తూ, భారతప్రభుత్వం లేఖ పంపింది. భారత ప్రాచీన సరిహద్దు, నిలకనుమకుదక్షిణంగాఉన్న బారాహోతీలోకి ప్రవేశించాలని చైనా అధికారులు ప్రయత్నించినందుకు భారత్‌అక్షేపణ తెలియజేసింది.

సెప్టెంబరు 21: సమితిలో చైనాకు స్థానంకల్పించాలని మళ్ళా భారతప్రతినిధివర్గం ప్రతిపాదించింది.

అక్టోబరు 14: వ్యాపార ఒప్పందంపై సంతకాలు జరిగాయి.

అక్టోబరు 18: రెండు దేశాలమధ్య స్నేహసంబంధాలను వర్ధిల్లు చేయాలనే తమ సిద్ధాంతం ప్రకారం శ్రీ నెహ్రూ చైనాను సందర్శించారు. చైనాలో వారు భారత సరిహద్దులోని 50,000 చ. మై. ప్రాంతాన్ని చైనాలో చూపిస్తూ, చైనాలో ఆమధ్య ప్రకటింపబడిన కొన్ని చిత్రపటాలనుగురించి చైనానాయకుల దృష్టికి తెచ్చారు. ఇది బహుశా ఏదో పొరపాటువల్ల జరిగిఉండవచ్చునని భారత్ ఈ విషయంగురించి అంతకు ముందే చెంచేసినట్లేరని భారత సరిహద్దులు స్పష్టమైనవి అందరికీ తెలిసినవి అని శ్రీ నెహ్రూ చెప్పారు. ఈ చిత్రపటాలు కొమింగ్‌టాంగ్ చిత్రపటాలనుండి తయారు చేసినవని వాటిని సవరింపజేయటానికి చైనాకు వ్రాసినట్లేకపోయిందని వాటిని పట్టించుకోవద్దని శ్రీ చౌ—ఎన్—లై బదులు చెప్పారు.

1955

ఏప్రిల్ 18: బర్మా, సింహళదేశం, భారత ఇండోనేషియా, పాకిస్థాన్‌దేశాల ఆధ్వర్యంలో జరిగిన ఆసియా—ఆఫ్రికా సమావేశంలో చైనా పాల్గొన్నది. ఈ సభలో చైనాకు ప్రాతినిధ్యం వహించటానికి ప్రజాప్రభుత్వానికిగల హక్కును శ్రీ నెహ్రూ సమర్థించారు. శ్రీ చౌ—ఎన్—లై, ఇతర ఆసియా, ఆఫ్రికా రాజ్యాల నాయకులతో సంబంధాలు పెంపొందించుకోవటానికి శ్రీనెహ్రూ పాయపడ్డారు.

మే 11: పార్మోజా సమస్య పరిష్కారానికి తమ కృషిని కొనసాగించటానికి శ్రీ కృష్ణ మీనన్ చైనాప్రభుత్వం కోర్కెపై పెకింగ్ సందర్శించారు.

జూన్ 28: బారాహోతీలో భారతప్రభుత్వానుమతి లేకుండా సేనలను ప్రవేశపెట్టినందుకు భారతప్రభుత్వం చైనాకు అక్షేపణ తెలియజేసింది.

సెప్టెంబర్ 15: ఉత్తరప్రదేశ్‌లోని డంజాన్‌లోకి 10 మైళ్ళ దూరంవరకు చైనా సైనికబృందం ఒకటి చొచ్చుకుని వచ్చింది.

సెప్టెంబర్ 20: సమితిలో చైనాకు సభ్యత్వం ఇవ్వాలని భారత్ తిరిగి విజ్ఞప్తి చేసింది.

నవంబరు 5: డంజాన్‌లో చైనా సేనలు ప్రవేశించటంగురించి భ

మద్రాసు వార్తలు

తీరాంధ్రలో తుపాను సూచన

వచ్చే 48 గంటల్లో ఈలోగా భారీవర్షాలు

మద్రాసు, నవంబరు 28: మద్రాసుకు తూర్పున 450 కిలో మీటర్ల దూరంలో సముద్రంలో వాయుగుండం ఏర్పడినకారణంచేత మద్రాసుకు వాయవ్యంగా వున్న ఆంధ్రప్రదేశ్ కోస్తా తీరంలో తుపాను సంభవించేపక్షాన్ గాలి కిస్తున్నది.

వచ్చే 48 గంటల్లో ఆంధ్రప్రదేశ్ లోని నెల్లూరు, గుంటూరు, కృష్ణా, ఉభయ గోదావరులు, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలో వేసవాలుతో కూడిన వర్షాలు పడే అవకాశాలున్నాయి.

ఈలోగా ఈప్రాంతాలలో భారీవర్షాలు పడతాయి.

అందువల్ల సముద్రంలో చేపలుపట్టే వారికి ఈ విషయాలు హెచ్చరికలు చేయబడినాయి.

కూరలవ్యాపారంలో అధిక లాభాలు

పోలీసులచే నిరోధకచర్యలు

మద్రాసు, నవంబరు 28 కూరగాయల వ్యాపారంలో అధిక లాభాలను చెయ్యడం నిరోధించడానికి మద్రాసు పోలీసులు ఒక ఉద్యమాన్ని ప్రారంభించారు.

నగరంలో కూరలమార్కెట్లు వున్న ప్రదేశాలకు పోలీసు అధికారులు వెళ్ళి, వ్యాపారస్తులను కలుసుకొని, పదుకును సరుసమైన ధరలకు అమ్మవలసిందిగా నిజ్ఞప్తి చేశారు.

కొన్నవారు బజారులో ఏ ధరలు పలుకుతున్నాయో, ఆ ధరలకే అమ్మితోట్ల అమ్మాలని, లేకపోతే తగు చర్యలు తీసుకోవలసి వస్తుందని వర్తకులను గట్టిగా హెచ్చరించారు.

రక్షణనిధికి మద్రాసు విశ్వవిద్యాలయంవిరాళం

43 వేలు: ఒక్కరోజున 3 లక్షలు వసూలు

మద్రాసు, నవంబరు 28: మద్రాసు విశ్వవిద్యాలయం అధ్యాపకులు, విద్యార్థి సిబ్బంది కలిసి జాతీయ రక్షణ నిధికి 43 వేల 589 రూపాయల 95 పైసలు, బంగారం ఉంగరాలు, గొలుసు, పతకాలు కొన్ని, విరాళంగా ఇచ్చారు, 27 వ తేదీనాడు 3 లక్షల రూపాయలు లభించాయి.

ఎంగనోట్లకేసు: కృష్ణన్ దరఖాస్తు

సుప్రీంకోర్టు త్రోసివేత

న్యూఢిల్లీ, నవంబరు 27: మద్రాసు హైకోర్టు తీర్పుపై అప్పీలు చేసుకోవటానికి ప్రత్యేకానుమతిని కోరుతూ శ్రీ జి. కృష్ణన్ పెట్టుకున్న దరఖాస్తును సుప్రీంకోర్టు త్రోసివుచ్చింది.

రూ 100 ల దొంగనోట్లను తయారు చేసినట్టు మద్రాసు హైకోర్టు వారిపై నేరాన్ని స్థిరపరిచింది.

శ్రీ కృష్ణన్‌కు కోయంబటూరులో కొన్ని కూలు మిల్లులు, ఆస్తిపాస్తులు ఉన్నాయి. సుమారు 15 లక్షల విలువ కల దొంగనోట్లను సృష్టించిన నేరానికి మద్రాసు హైకోర్టు వ్యాయమూర్తి శ్రీ కృష్ణన్‌కు 10 సంవత్సరాల కఠినశిక్ష విధించారు.

తమ పేరు పెట్టడానికి శ్రీ ఆలపాటి విముఖత

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 28: విజయవాడలో నూతనముగా నిర్మించబడుతున్న పురపాలకసంఘ బట్టల మార్కెట్టుకు శ్రీ ఆలపాటి వెంకటరామయ్య (పురపాలకశాఖ మంత్రి) పేరు పెట్టాలన్న ప్రతిపాదనకు శ్రీ ఆలపాటి విముఖతను వెలిబుచ్చారు.

ఈ విషయమై ఒక పత్రికలో పడిన వార్తపై వ్యాఖ్యానిస్తూ మంత్రి ఇలా అన్నారు: "నేను కేవలము ఒక సామాన్యకాంగ్రెసు సేవకుడను. విజయవాడ బట్టల మార్కెట్‌కు నా పేరు పెట్టాలనే ప్రతిపాదనకు తగిన అర్హత, పోస్తు నాకు లేదు. ఆ గౌరవానికి నాకు కాలదని నమ్ముచున్నాను. ఈ ప్రతిపాదన చేసిన స్నేహితులకు నేను కృతజ్ఞత తెలియజేయవలసివున్నప్పటికీ, యీ ప్రతిపాదనకు నేను విముఖుడను అని స్పష్టము చేయదలచుకున్నాను. ఈ విషయములో యింక రాద్ధాంతాలు అనవసరమనీ, దీనిపై చర్చ శోచనీయమవదని అందరినీ కోరుతున్నాను."

మంత్రుల కార్యక్రమాలు

హైదరాబాదులో శాఖామంత్రి [illegible] యు. [illegible] హైదరాబాద్, నవంబరు [illegible] కూడా [illegible] డిసెంబరు 2 కు తిరిగి వస్తారు.

అస్సాంకు ఆంధ్ర వాలంటీర్లు

జిల్లాకాంగ్రెసు సంఘాలకు శ్రీ బ్రహ్మయ్య సర్క్యులరు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 28: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసుఅధ్యక్షుడు శ్రీ కొట్టే పాటి బ్రహ్మయ్య, అస్సాం ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షునికి ఒక లేఖ వ్రాస్తూ చైనాతో పోరాటంలో పాల్గొనేందుకు అస్సాం ప్రజలను, కాంగ్రెసుసంఘాన్ని అభినందించారు. రక్షణ ఏర్పాట్లకు మనుష్యులతోను, వస్తువులతోను తమ సంపూర్ణ సహకారము వుండగలదని తెలియజేశారు.

ఆంధ్రదేశీయులు చేయవలసిన పనులేమి టో, వాయకులసేవను తాము ఎలాగైనా వినియోగించదలచుకున్నారో అస్సాం ప్రదేశ్ కాంగ్రెస్ తెలియజేయగానే ఆంధ్రకాంగ్రెసు వాయకులబృందం మొదటిదానిని పంపుతామని కూడా అదేలేఖలో ఆయనవ్రాశారు.

ఈ పందిర్యమువ శ్రీ బ్రహ్మయ్య, రక్షణ నిధికుబకు, వాలంటీర్లుగా అస్సాం వెళ్ళటానికి సిద్ధముగావున్న పందిమంది కాంగ్రెసు కార్యకర్తల జాబితాను పంపవలసిందిగా జిల్లా కాంగ్రెసు సంఘాలన్నిటినీ కోరారు.

పాక్ పార్లమెంటులో ప్రతిపక్షం నాయకుడు

అయూబ్ సోదరుని ఎన్నిక

రావల్పిండి, నవంబరు 28: పాకిస్తాన్ పార్లమెంటులో పంకీర్ణ ప్రతిపక్షవాయకుడుగా సర్దార్ బహదూర్ ఖాన్ ఎన్నికయ్యారు. ఈయన పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ అయూబ్ ఖాన్ సోదరుడు. సంకీర్ణ ప్రతిపక్షవర్గంలో 60 మంది సభ్యులున్నారు.

ఎన్నికట్రిబ్యునల్ ఉత్తర్వుపై బ్రహ్మానందరెడ్డి రిట్

విచారణకు హైకోర్టు అనుమతి: దావాలో దరిమిలాచర్య నిలుపుదల

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 28. ఎన్నికల న్యాయస్థానము 1962 నవంబరు 7 వ తేదీన ఇచ్చిన వుత్తర్వును రద్దుచేయగోరుతూ ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ కాంగ్రెసుబ్రహ్మానందరెడ్డి దాఖలుచేసిన రిట్‌ను నేడు హైకోర్టులో న్యాయమూర్తులు శ్రీ జగన్మోహన్ రెడ్డి, శ్రీ మానికన్నయ్య దాఖలు చేసుకున్నారు.

ఇటీవలి ఎన్నికలలో ఓటరుకు లంచాలు ఇవ్వడము, వారిని పోలింగ్ కేంద్రాలకు స్వంతవాహనాలలో చేరవేయడము, ఎన్నికల వ్యయం తప్పుగా దాఖలు చేయడంలాంటి అవినీతి చర్యలను ఆరోపించి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి ఎన్నికచెల్లదనూడదని శ్రీ పి. హెచ్. సుబ్బారావు ఎన్నిక అర్జీ దాఖలుచేశారు. ఆ అర్జీలో శ్రీ జాగర మూడి చంద్రమౌళికూడా రెండవ ప్రతివాదిగా చేర్చారు. అర్జీదారుడు అర్జీలో చేసిన ఆరోపణలను ఋజువుచేసుకుంటూ 1951 సంవత్సరపు ప్రజా ప్రాతినిధ్య ముచట్టము కలమన్ 83 (2) క్రింద దాఖలు చేయవలసిన వాగ్మూలమును దాఖలు చేయలేదు.

అయితే, శ్రీ బ్రహ్మానందరెడ్డితో పాటు రెండవ ప్రతివాదిగా చేర్చబడిన శ్రీ జాగర మూడి చంద్రమౌళి అర్జీలోని ఆరోపణలను బలపరుస్తూ వాగ్మూలము దాఖలుచేసి వివరాలు ఇస్తూ కొత్త కారణాలు చూపించారు.

కలమన్ 83 క్రింద వాగ్మూలము దాఖలు చేయవలసినదనీ, అర్జీలోని ఆరోపణలు అస్పష్టముగా వున్నందున వెంటనే పరాపరి ఎన్నిక అర్జీని రద్దుచేయవలసిందిగా ఎన్నిక వ్యాయస్థానమును బ్రహ్మానందరెడ్డి అర్థించారు. వివరాలు ఇస్తూ శ్రీ చంద్రమౌళి దాఖలు చేసిన వాగ్మూలము స్వీకరించుటకు వీలు లేదని కూడా ఆయన అన్నారు.

ఆక్షేపణలు చాలా టెక్నికల్‌గా వున్నాయనీ, ఎన్నిక చెల్లదనటానికి రెండవ ప్రతివాదికూడా కారణాలు చూపించవచ్చునని చెప్పి 1962 నవంబరు 7 వ తేదీన ఎన్నిక వ్యాయస్థానము బ్రహ్మానందరెడ్డి అభ్యంతరాన్ని త్రోసివేశారు.

ఈ వుత్తర్వును రద్దుచేయగోరుతూ నే ఈ రిట్ దాఖలు అయింది.

న్యాయమూర్తులు, రిట్‌ను దాఖలు చేసుకొని ఎన్నిక అర్జీపై తదనంతర చర్యను నిలుపుచేశారు.

న్యాయవాదులు శ్రీయుతులు జి. బాలపరమేశ్వరరావు, కె. కొలందరెడ్డి, ఎరాసు అయ్యపురెడ్డి అర్జీదార్లనీ తరిపున హాజరయ్యారు. శ్రీ రామకిర్షణ, శ్రీ. పి. ఎ. చౌదరి ప్రతివాదుల తరిపున నోటీసు అందుకున్నారు.

మద్రాసుకు శ్రీ సంజీవరెడ్డి

హైదరాబాదు, నవంబరు 29. ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి 30 తారీఖున హైదరాబాదునుంచి విమానంలో బయలుదేరి మద్రాసు చేరుకుంటారు.

కామరాజ్ ముఖ్యమంత్రుల సమావేశంలో పాల్గొనే నిమిత్తం ఆయన మద్రాసుకు వెళుతున్నారు.

మద్రాసులో ముఖ్యమంత్రి ప్రభుత్వ అతిథిగావుంటారు. [illegible] డిసెంబరు 1 శనివారం [illegible] సమావేశంలో ఆయన హైదరాబాదుకు తిరిగి వస్తారు.

కాశ్మీర్ సమస్యను భారత్ పాకిస్తాన్లే తేల్చుకోవాలి

హారిమన్ సలహా: అమెరికా చేస్తున్న ఆయుధ సహాయానికి పరితుల్లేవని వివరణ

న్యూఢిల్లీ, నవంబరు 28:

ఎటువంటి షరతులు లేకుండానే చైనా దురాక్రమణను ఎదుర్కొనడానికి అమెరికా భారత్‌కు సహాయంచేస్తుందని, ఆయుధాలు ఇస్తున్నదని అమెరికా ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ అవిరెల్ హారిమన్ నేడు పత్రికావిలేఖరులతో ప్రసంగిస్తూ ప్రకటించారు.

రాజకీయంగాగూడా అమెరికా ఎటువంటి షరతులు పెట్టకుండా సహాయం చేస్తున్నది అంటే, భారతదేశానికి తన ఇష్టం వచ్చిన విధానాన్ని అనుసరించగల స్వాతంత్ర్యం గుర్తింపబడినట్లే అర్థం అని ఆయన వివరించారు.

భారతదేశానికి చైనా దండయాత్రను, ప్రమాదాన్ని ఎదుర్కొనడానికి సహాయం చెయ్యాలని అమెరికా చేసుకున్న నిర్ణయం చాలా వివేకవంతమైనదనికూడా ఆయన స్పష్టం చేశారు.

"భారతదేశానికి ఈ పరిస్థితిలో సైనికసహాయంచేయడంవల్ల పాకిస్తాన్‌ను గూడా మేము రక్షించినట్లవుతున్నది. అమెరికా, భారతదేశాల సంరక్షణ నిమిత్తం కాకపోగా అఖిల స్వతంత్ర ప్రపంచ సంరక్షణ నిమిత్తమూ మేము ఈ సహాయం చేస్తున్నాము" అన్నారు.

తమ ఈ అభిప్రాయంతో పాకిస్తాన్ ఏకీభవించనందుకు శ్రీ హారిమన్ విచారాన్ని అభివ్యక్తం చేశారు.

ఇప్పుడు భారతదేశానికి ఇస్తున్న ఆయుధాలు పాకిస్తాన్‌పై ఉపయోగింపబడగలవనే పాకిస్తాన్ భయాన్ని పారద్రోలేనిమిత్తం అమెరికా భారతదేశం నుండి ఈ ఆయుధాలను అట్లా ఉపయోగించము అన్న హామీని పుచ్చుకున్నదని, చైనా గుంటి క్రమణనుండి భారతదేశాన్ని సంరక్షించుటనే నిమిత్తమే ఈ ఆయుధాలను భారత్ ఉపయోగిస్తుందని శ్రీ హారిమన్ వివరించారు.

పాకిస్తాన్ దగ్గరనుంచి ఇటువంటి హామీలే పుచ్చుకున్నాము. సైనికపు ఒప్పందాలక్రింద ఇచ్చిన ఆయుధాలను పాకిస్తాన్ ఎన్నటికీ భారతదేశంపై ప్రయోగించేందుకు వీలులేదు" అని శ్రీ హారిమన్ పాకిస్తాన్‌ను హెచ్చరించారు.

కాశ్మీరును గురించిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ, ఈ సమస్య శ్రీ నెహ్రూతో తానుజరిపిన మంతనాలలో చర్చకు వచ్చిందని శ్రీ హారిమన్ చెప్పారు.

"అమెరికాకు సంబంధించినంతవరకు ఈ సమస్య భారత పాకిస్తాన్‌ల సమస్య. సహజంగా ఈ రెండు దేశాల మధ్య సయోధ్య ఏర్పడటం, భారతదేశ రక్షణకు ఇమిడ్డి ప్రయత్నం జరగడం మేము వాంఛిస్తాము. ఒక్క విషయం ఇక్కడ మీరు జ్ఞాపకం పెట్టుకోవాలి. మేము ఇక్కడ మిత్రులతో వ్యవహారం జరుపుతున్నాము" అన్నారు.

చైనా దండయాత్ర అఖిలభారతదేశానికి ప్రమాదం తెచ్చిపెట్టిందనీ, ఇవ్వాళ వచ్చినా, రేపు వచ్చినా, ఈ ప్రమాదం భారత పాకిస్తాన్‌లు రెండూ ఈ దండయాత్రను వాస్తవ విషయంగా గుర్తించవలసి వున్నదని గూడా శ్రీ హారిమన్ చెప్పారు.

కాశ్మీర్ విషయంలో ఒప్పందం చట్టాన్ని పదుర్చుకోవాలి అనే విషయం ఎత్తుకోలేదని శ్రీ హారిమన్ చెప్పారు.

చైనాతో పాకిస్తాన్ విరోధ్ధ సమాధానాన్ని వ్రాసుకుంటే, అది మధ్యప్రాచ్య, మనిలా సైనిక మతడాలాలకు విరుద్ధం అవుతుందా, కాదా, అని విలేఖరులు ప్రశ్నించగా, తాను ఇంకా ఆ ఒప్పందం విషయాలను పరిశీలించలేదుగనుక, అది ఏమయ్యేది తాను చెప్పలేనని ఆయన సమాధానం చెప్పారు.

చైనాతో విరోధ్ధ సమాధానంవల్ల లాభంలేదు. పాకిస్తాన్ అట్టి ఒప్పందం చేసుకుంటుందని నేను అనుకోడంలేదు అన్నారు.

చైనాపరిణామాలు

మరింత అయోమయం: లక్ష్మీమీనన్ వెళ్లడి

రంగూన్, నవంబరు 28: యుద్ధవిరమణ ప్రతిపాదనలలోని సందిగ్ధాంశాలమీద చర్చించి, భారతప్రభుత్వంకోరిన వివరణలకు, చైనాప్రభుత్వం పంపిన సమాధానం, అసలు ప్రతిపాదనలకన్నా మరింత అయోమయంగా ఉన్నదనిభారతదేశానికి ఆంగ్లశాఖ సహాయమంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ నేడిచట వెల్లడించారు.

అందుచేతనే భారత ప్రభుత్వం తన వైఖరిని వివరించడానికి ప్రతినిధి వర్గాన్ని పంపవలసి వచ్చిందని ఆమె అన్నారు.

మహారాష్ట్ర గవర్నర్ ప్రమాణ స్వీకారం

బొంబాయి, నవంబరు 27: మహారాష్ట్ర గవర్నర్‌గా శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ఇవ్వాళ సాయంత్రం ప్రమాణ స్వీకారం చేశారు.

మంచి నాణ్యమైన ఫర్నిచరుకు

CROMELITE MANUFACTURING

ట్యూబులర్ ఫోల్డింగ్ ఫర్నిచరును కొనండి

ఆఖరువారం సెలెక్ట్... (మద్రాసు)లో
రోజూ 2-45, 6-15 & 9-45
గీతాంజలి పిక్చర్స్ వారి
బీస్ సాల్ బాద్
సంగీతము: హేమంత్‌కుమార్
ఆదివారం ఉ॥ 10 గంటలకు దొంగరాముడు (తెలుగు)



మోడల్ 0374
6-వాల్వ్
9 విధములైన పనులు చేయుటకు

ఆల్-వేవ్
4-బ్యాండ్
పియానో-కీ-స్విచ్
ఎసి లేక ఎసి/డిసి
(రెండు సమానాలు)
వెల రు. 375-00
ఎక్సైజ్ డ్యూటి రు. 30-00
స్థానిక పన్నులు అదనం

మర్ఫీ రేడియో కుటుంబమునకంతా ఆనందమిచ్చును!

అది మాకు, మీకు కూడా శ్రేయస్కరం

రిజర్వేషన్లు చేయించుకొని వాడని టిక్కెట్లను తిరిగి యిచ్చినప్పుడు, ఆ విధంగా రద్దుచేసినందుకు గాను యీ క్రింద పేర్కొనబడిన ప్రకారం ఛార్జీ వసూలు చేయబడుతుంది.



సకాలంలో టిక్కెట్లను తిరిగియిచ్చి, డబ్బు వాపసు పుచ్చుకొనండి



ప్రయాణం ప్రారంభమగు తేదీకి ముందు యీ క్రింద పేర్కొన కాలపు వ్యవధిలో టిక్కెట్లను తిరిగి యిచ్చినవారు	ఒక్కొక్క ప్రయాణీకునికి కాను వసూలుచేయవలసిన ఛార్జీ	
	ఎయిర్ కండీషన్డ్ 1వ తరగతి	రెండు, మూడు తరగతులు
అయితే రోజులకు పంచి అయినను, నాలుగు రోజుల మధ్య మూడు, రెండు రోజుల మధ్య	రు 3-00 రు 5-00	రు 1-00 రు 1-50
టిక్కెట్టు ఛార్జీలో 10వ వంతు అయితే		టిక్కెట్టు ఛార్జీలో 10వ వంతు అయితే
కనీసం	రు 5-00	కనీసం రు 1-50
గరిష్టం	రు 10-00	గరిష్టం రు 3-00
ఒక రోజు, లేదా రెండు దినములకు లోపల 24 గంటల మధ్యలో	టిక్కెట్టు ఛార్జీలో 20వ వంతు, అయితే	టిక్కెట్టు ఛార్జీలో 20వ వంతు, అయితే
	కనీసం రు 5-00	కనీసం రు 1-50
	గరిష్టం రు 15-00	గరిష్టం రు 5-00
తండ్రి లేదా తల్లి చనిపోయిన సందర్భ 24 గంటల కన్న కక్కువ వ్యవధిలో	పరిశీలన పత్రికలలో తగు తీరుగా ఇవ్వబడును. కన్యాదానము కొరకై ప్రత్యేక ఏర్పాటులను కూడుకొనుటకు ప్రయాణం.	

టిక్కెట్టును కొన్న ఆసిసుకే డబ్బు ముందరకైనా టిక్కెట్టును పంపండి.

తూర్పు రైల్వే
ఆగ్నేయ రైల్వే

ఉద్యోగాన్ని పొందండి
300, 600 లకు 1200రూ॥, 50పైసలు రూ॥1 లకు 2 రూ॥ చొప్పున త్రిలోకా, రెండు యేండ్లలో తిరిగి చెల్లింపు పద్ధతిపై పొందండి. ఇంగ్లీషులోనే ఉత్తరాలు వ్రాయండి.
SUJATA (Pri) LTD.,
(40), Qutab Road, Delhi.

MANUFACTURERS & SUPPLIERS OF:
ELECTRIC & GAS, WELDING ACCESSORIES, WORKERS SAFETY, EQUIPMENTS ETC.
Gram: JOINTWELD
Phone :-79170
Rani INDUSTRIES
642, HAINES ROAD,
BOMBAY-11.

భారతకు యిరాన్ మద్దతు

టెయిరాన్, నవంబరు 28: అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు శ్రీ నాసర్ తోను, భారతదేశం కొయిరోకు పంపిన న్యాయ మంత్రి శ్రీ కృష్ణతోను, భారత విత్తశాఖ శాఖ ప్రధాన కార్యదర్శితోను ఇంద్ర దింపులు సాగించడానికి యిరాన్ స్థానియా విదేశాంగమంత్రి శ్రీ ఫరావిక్ నిన్న రాత్రి హఠాత్తుగా ఇక్కడికి వచ్చారు.

వచ్చేప్పుడు ఆయన తన తో, మార్షల్ టిటోనుండి శ్రీ నాసర్‌కు ఒక సందేశాన్ని తీసుకు వచ్చారు.

సంప్రదేశంలో నూర్మల్ టిటో భారతి నైనా పరిష్కారం వివాదం పరిష్కారానికి కొన్ని సూచనలు చేసినట్లు, ఆ సూచనలలో ఆయన భారతి ప్రధాని ప్రతిపాదనను 19:2 సెప్టంబరు 8 స్థానాలకు సైన్యాలు మళ్లడాన్ని గురించింది, గట్టిగా సమర్థించినట్లు తెలుస్తున్నది.



పశ్చిమజర్మనీ అధ్యక్షుడు శ్రీ లూబ్కేకు, వారి సతికి పాలం విమానాశ్రయంలో రాష్ట్రపతి రాధాకృష్ణన్, ఉపరాష్ట్రపతి జకీర్ హుస్సేన్, ప్రధాని నెహ్రూ ప్రభృతులు స్వాగతం చెప్పినప్పటి దృశ్యం.

అమెరికారు భారత్ చక్కెరి అమ్మకం

వాషింగ్టన్, నవంబరు 27: 1962 సంవత్సరం భారతదేశం అమెరికాకు 30,382 టన్నుల ముడి చక్కెరను పంపగలదని కేంద్రప్రభుత్వ వ్యవసాయ కార్యదర్శి శ్రీ ఆర్విల్ ఫ్రీమన్ ప్రకటించారు.

జనవరి 1 నుండి ప్రారంభమయ్యే కొత్త సంవత్సరానికి అమెరికా చక్కెర అవసరాలను ప్రారంభంలో 9,800,000 టన్నులుగా నిర్ణయించాలని శ్రీ ఫ్రీమన్ ప్రతిపాదించారు.

అమెరికా పత్తి

వాషింగ్టన్, నవంబరు 27. శాంతి పావను ఆశించే కార్యక్రమం క్రింద భారతదేశానికి అమెరికా 3,000,000 బేళ్ళ పత్తిని అమ్ముతున్నదని వ్యవసాయశాఖ నేడు ప్రకటించింది.

దీని ఖరీదు 46,600,000 డాలర్లు.

పెరుగుతున్న మాలు వస్త్రాల అవసరాలను తీర్చుటంలో ఉపకరిస్తే భారతకు సాయపడగలదని వ్యవసాయశాఖ ప్రకటించింది.

మంచి నాణ్యమైన ఫర్నిచరును
CROMELITE MANUFACTURING
ట్యూబులర్ ఫోల్డింగ్ ఫర్నిచరును కొనండి

tartarex
TARTAREX
పంటిపై పేరుగించి, బీడా, పొగాకు, సిగరెట్, బీడీలవల్లనుండి తొలగించును
PRODUCT OF
FAHNS, WALKER & CO.
Commonwealth, Nariman Point,
BOMBAY 1.
డిస్ట్రిబ్యూటర్లు:
రాయల్ మెడికల్ హాల్,
అఫ్జల్‌గంజ్, హైదరాబాదు.

ఈరోజునుండి!
మ్యాట్నీతో
దేవానంద్—వహీదారెహమాన్
రాహుల్ థియేటర్సు
రూప్ కీ రాణి చోరోంకీ రాజా
సంగీతం
శంకర్-జైకిషన్
తీదుర్గాఫిలిం డిస్ట్రిబ్యూటర్సు
వరస్వతీ పిక్చరు ప్యాలెస్—గుంటూరు, మినర్వా టాకీస్—కాకినాడ
2—12—62 ఉదయం ఆటతో ప్రారంభం.
శ్రీ రామకృష్ణ పిక్చరు ప్యాలెస్ — విశాఖపట్నం

నేవ ఫ్లీపణిలో బ్రిటన్ చేరినా కామన్‌వెల్తు దెబ్బ తినదు

పశ్చిమజర్మనీ అధ్యక్షునిహామీ: వ్యాపారం మామూలుగానే వుంటుంది

న్యూఢిల్లీ, నవంబరు 28: ఐరోపా సమితిలో బ్రిటన్ చేరినంతమాత్రాన కామన్వెల్తు దేశాల మధ్య వాణిజ్యం దెబ్బతినబోదని పశ్చిమ జర్మనీ అధ్యక్షుడు శ్రీ హెన్రిచ్ లుబ్కే హామీ ఇచ్చారు.

పార్లమెంటు ఉభయసభల సభ్యుల సమావేశంలో మాడా డుతూ శ్రీ లుబ్కే "ఐరోపా చేదగాపుంటే మీరు ఎలా అభివృద్ధి చెందలేరో, అలాగే మీరు చేదగాపుంటే ఐరోపా కూడా అభివృద్ధి చెందలేదని మాకు బాగా తెలుసు." అని చెప్పారు. ఇంకా ఇలా అన్నారు.

"న్యాయమయిన అంతర్రాష్ట్రీయ భద్రతా, శాంతి, పునర్నిర్మాణాలే ఆర్థిక సాంఘిక అభ్యుదయం సిద్ధిస్తుందనుకో వక్కర్లేదు. ఆయా జాతుల మధ్య పరస్పర విశ్వాసంతో, పన్నిహితమయిన సహకారాలు కూడా వుండాలి.

"చైనా సాగించిన ఈ దురాక్రమణ పట్ల మా విచారం, ఆగ్రహం, ఆందోళన, వ్యక్తంచేస్తున్నాం. జర్మన్ జాతి అంతా భారతపట్ల హానుభూతితో వున్నది. మీకు విజయం కలగాలనే మా ఆకాంక్ష, ఎందుకంటే ఈ పోరాటం స్వేచ్ఛాయుత ప్రజాస్వామిక వ్యవస్థ రక్షణకు కూడా సాగుతున్నది.

ఒకజాతి బలవంతాన రెండుగా చీల్చబడివుంటే అంతర్జాతీయ సంబంధాలలో స్థిరత్వం వస్తుందంటారు. అయినా మేము సహనంతో వేచివుంటాం: బలప్రయోగంతో జర్మనీ ఏకీకరణసమస్య పరిష్కరించప్రయత్నించబోము. భారతదేశం సహా ప్రపంచంలోని అన్ని దేశాలసమస్యలను ఈ ముఖ్యమయినవిషయంలో పనుగంచాలని అర్థిస్తున్నాం.

"రష్యాతన దాని మిత్రులతోను కూడా రాజీపడే ఓపిక జర్మన్లకున్నది, సైనికవాదం, పగతీర్చుకు నే తత్వం. వీటితో మా విధానం ఆధారపడలేదు."

"మాపూర్వపు రాజధాని బెర్లిన్‌లో స్వేచ్ఛనభవించేభాగం హోదా, స్థితి, వీటితో జర్మనీ విభజన సమస్య పన్నిహితంగా ముడివడి వున్నది. స్వేచ్ఛా ప్రపంచం నుంచి ఆ కొసముక్కను విడదీసి కలిసేసుకోవాలని కమ్యూనిస్టు కూటమి వాంఛ."

"పశ్చిమ జర్మనీకి భారతదేశానికి మూలసూత్రాలలో చాలా ఐక్యత వున్నది. ప్రపంచ సమస్యల పరిష్కారి మార్గాల పట్ల అభిప్రాయాలు భేదమూ వుండవచ్చు. కాని మేము మాస్వాతంత్ర్యాన్ని రక్షించుకోలేము. అందుకని సమష్టి భద్రతదృష్ట్యా ఇతరదేశాలతో కలవవలసివచ్చినది."

"మానవసే వ్యధ. హోదాపట్లగౌరవ కలవారంతా దాస్యంలో క్రుంగిపోతుల పట్ల సానుభూతి కనబరచాలి."

"మన ఉభయదేశాలపైన చాలా భారం వున్నది. అయినా ఈ ఆందోళనలుతీరి మీపరిధిలో వ్యాయామపరిస్థితులు ఏర్పడగలవని, అలాగే మా జాతిమొత్తం సమైక్యమై స్వేచ్ఛ సమృద్ధి పొందగలదని నా విశ్వాసం."

చైనా సైనికబలం

లండన్, నవంబరు 28: చైనా యుద్ధసేనల బలం సుమారు 2,250,000 అని రష్యా సేనల బలం సుమారు 3,500,000 అని నేడు కామన్సు సభలో బ్రిటిష్ రక్షణ మంత్రి ఒకరి ప్రశ్నలకు సమాధానంగా వెల్లడిచేశారు.

కలకత్తాలో మొదటి వారంలోనే రు. 2,25,000 లు నికరాదాయం వచ్చిన చిత్రం
నేడే చూడండి!
రజతోత్సవములు జరుపుకున్న లేడీ స్టూడెంట్ "ఆశా" చిత్రాలలో నటించిన జంట
వైజయంతిమాల. కిషోర్‌కుమార్
నటించిన
సంగీతం శంకర్-జైకిషన్
ఆర్.యస్.బి. ఫిలింస్
నిర్మాత రాజేంద్రసింగ్ బేడి
దర్శకత్వం అమర్‌కుమార్
రంగోలి
శ్రీదుర్గాఫిలిం డిస్ట్రిబ్యూటర్సు
మ్యాట్నీతో: విజయవాడ - శ్రీనివాసమహల్ || రాజమండ్రి - విజయా టాకీస్

రోజూతొడిగే దుస్తులు
సన్‌లైట్ వల్ల
ఎంత తెలుపో
ఎంత కాంతియో
రోజూ తొడిగే దుస్తులు. ఎంతో కొత్తగాను, ఎంతో శుభ్రంగాను మరియు తెల్లగాను, కాంతిగాను వున్నవి...సన్‌లైట్‌తో పుతుకుట వల్లనే. మీ ఇంట్లో బట్టలన్నిటిని పుతుకుటకు సన్‌లైట్ వాడండి.
సన్‌లైట్ ఉత్తమ నురగనిచ్చే శుద్ధమైన సబ్బు
హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్
S. 33-X32 TL.

తెలంగాణాలో భూమి బినామీ విక్రయాలు

ఖరారుచేసే శాసనంపై ప్రణాళికాసంఘంతో చర్చ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 28: తెలంగాణా జిల్లాలో భూమి బినామీ బదిలీలను ఖరారు చేయడానికి సంబంధించిన శాసనముచేసే సమస్యపై త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వము ప్రతిపక్షులమధ్య చర్చలు జరుగగలవని ఆంధ్రప్రదేశ్ రెవిన్యూ మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి నేడు ఇక్కడ చెప్పారు.

ఈ సందర్భమున ఢిల్లీలో ప్రణాళికాసంఘం సభ్యులు శ్రీ శ్రీమన్నారాయణ్, శ్రీ తిరుగోకీ సింగ్, కేంద్ర ఉపమంత్రి శ్రీ బి. ఆర్. పటాభిరామన్ కేంద్ర ప్రభుత్వ ఇతర ప్రతినిధులతో చర్చించి మంత్రి ఢిల్లీనుండి నిన్న తిరిగివచ్చారు.

చర్చలు పూర్తి కాలేదని మరల హైదరాబాదులో శాసనసభ సమావేశాలు జరిగినపుడు కొనసాగుతాయని చెప్పారు. రాష్ట్రప్రభుత్వ ప్రతినిధులతో చర్చలు కొనసాగించడానికానా, భారతప్రభుత్వ ఉద్యోగి శ్రీ అయ్యంగారు మరల హైదరాబాదు వస్తారని తెలియజేశారు.

ఈ సమస్యను వివరిస్తూ శ్రీ రామచంద్రారెడ్డి ఇలా చెప్పారు: "హైదరాబాదు వ్యవసాయదారులు (కౌలుదారులు) బదిలీలు, అమ్మకాలతో భూమి విక్రయాలు జరిగాయని చెప్పుతారు. అయితే బదిలీలు, విక్రయాలు జరిగిన సందర్భాలు అనేకము వున్నాయి. పార్టీల మధ్య పెద్దమనుష్యుల జప్పందము వుంది. ప్లాం ప్రకారం లేదు. రిజిస్టరు కాలేదు. అటువంటి కేసులను రాష్ట్ర ప్రభుత్వము శాస్త్రీయం, క్రమబద్ధము చేయదలచి-ని. కిటన్నింటినీ పత్రాలు, రిజిస్ట్రేషన్ ద్వారా క్రమబద్ధము చేయవలసిరావచ్చు. కాదనము చేయడము అవసరమని ప్రభుత్వము భావించింది."

అటువంటి శాసనమును ఆంధ్ర ప్రదేశ్ చట్టసభలు ప్రణాళిక సంఘానికి ఇష్టములేదని శ్రీ రామచంద్రారెడ్డి చెప్పడంలేదు.

మెదక్‌లో ఆస్తిపన్ను వసూలు

నిలుపుచేస్తూ హైకోర్టు తుత్తర్వు

హైదరాబాదు, నవంబరు 28:— హైకోర్టులో నేడు న్యా॥ చంద్రశేఖర శాస్త్రి మెదక్ మునిసిపాలిటీకి వ్యతిరేకముగా వచ్చిన రిట్‌ను అనుమతించి ఆస్తిపన్నుల వసూలు చేయకుండా ప్రతివాదులను నిరోధిస్తూ తుత్తర్వు చేశారు.

అరీ దాదాపు, శ్రీ జి వెంకయ్యగుప్త పంతేమేం సంఘం తీర్పునవాస్తవాలలో మెదకు మునిసిపాలిటీ ఇటీవలి ఆస్తిపన్నుల పెంచ్చరింపడియులో, అన్ని విలువను ముగింపుచేయడములో పొరపడ్డారని, హైకోర్టు నిర్ణయించిన సూత్రాలకు భిన్నముగా, అశాస్త్రీయముగా వ్యవహరించిందని ఆరోపించారు.

చవన్ ఎన్నిక

బొంగంగాబాద్, నవంబరు 27: మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు అయిన శ్రీ వసంతరావ్ పాటిల్ రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా యిచ్చారు. ఆయన తన రాజీనామాలేఖను రాజ్యసభ అధ్యక్షులవికి పంపించారు.

రక్షణమంత్రిగా నియమితులైన శ్రీ వై. బి. చవన్ ఎన్నికకావటానికిలుగా తాను పార్లమెంటు సభ్యునికి రాజీనామా యిస్తున్నట్టు శ్రీ పాటిల్ విలేకరులతో చెప్పారు.

(శ్రీ చవన్ మహారాష్ట్ర ముఖ్యమంత్రి)

4 వ వారం
విశాల్ పిక్చర్స్ వారి
మదనకామరాజు కథ
నిర్మాత-దర్శకుడు: బి. విఠలాచార్య
సంగీతం: రాజన్-నాగేంద్ర
YARAKA

2 వ వారం
విక్రమ్ ప్రొడక్షన్స్
ఆరాధనలు
నిర్మాత-దర్శకుడు.. బి.యస్.రంగా
సంగీతం.. విశ్వనాథన్-రామమూర్తి
మాటలు-పాటలు.. సముద్రాల జూనియర్
నవయుగ

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Editor Sambhu Prasad. Phone: Madras 22244 & 21747 Hyderabad: 5703